


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు 8


# హామీలన్నీ అమలు చేస్తున్నాం

- అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- పింఛన్లపై వైసీపీ, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛను అందజేస్తాం
- వైసీపీ హయాంలోనే కక్షపూరితంగా పేదలకు పింఛన్లు, రేషన్ కార్డుల తొలగింపు
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, సత్య, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే





కొండేపి, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం కొండేపిలో టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా మంత్రి స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్ ఫాస్ట్‌గా అమలు చేస్తున్నామని చెప్పారు. ఫింఛన్లు పెంచడంతో పాటు, ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా తల్లికి వందనం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డిఎస్సీ ఇలా అన్ని హామీలు అమలు చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నార న్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి అభ్యర్థులు గెలిచే విధంగా పని చేయాలని కోరారు. పింఛన్లపై వైసీపీ, బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని ఫింఛన్ల వేరిఫికేషన్ మాత్రమే

మిగతా 8లో



# ప్రకాశం పంతులు త్యాగాలు ఆచరణీయం

**154వ జయంతిలో మంత్రి స్వామి, ఎమ్మెల్యే రాంగోపాల్‌రెడ్డి, దామచర్ల సత్య, ఎమ్మెల్యే బిఎన్, కలెక్టర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని మనందరం రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నా రు. టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఒంగోలు కలెక్టర్ కార్యాల యంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ కుమార్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ డా విజయకుమార్,

మిగతా 8లో

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి



**కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రలో మంత్రి స్వామి, సత్య, బిఎన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్.విజయకుమార్, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఏపి మాల వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా

మిగతా 8లో







6 లో...

# ఒంగోలులో కదంతొక్కిన కామ్రేడ్లు

- అట్టహాసంగా సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ప్రారంభం
- వేలాదిమందితో నగరంలో మహా ప్రదర్శన
- ఆకట్టుకున్న రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు, ప్రత్యేక ఆకర్షణగా కళారూపాలు




# నేటి సమాజానికి టంగుటూరి మార్గదర్శకులు: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

నేటి సమాజానికి టంగుటూరి ప్రకాశం పంతులు మార్గదర్శకంగా నిలిచారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో శనివారం జరిగాయి. ఏర్పాటుచేసిన ప్రకాశం పంతులు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురొడ్డి గుండె చూపిన ధైర్యశాలి ప్రకాశం పంతులు



సేవలు అనుసరణీయమని కలెక్టర్ అన్నారు. అత్యంత పేదరిక కుటుంబంలో జన్మించిన ప్రకాశం పంతులు బంధువుల ఇంట్లో ఉండి చదువుకున్నారని తెలిపారు. ఆయన తెలివితేటలను గుర్తించిన ఉపాధ్యాయుడు తనతో పాటు రాజమండ్రి కి తీసుకువెళ్లారన్నారు. ప్రకాశం పంతులకు చదువుకునే అవకాశం కల్పించడంతో ఉన్నతంగా ఎదిగారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు యువతరానికి స్ఫూర్తిగా నిలిచారని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ప్రకాశం పంతులు ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి, సైమన్ కమీషన్ కు ఎదురొడ్డి బ్రిటిష్ వారిని ధీరోదాత్తంగా ఎదుర్కొనడమే కాకుండా స్వాతంత్ర్య సముపార్జనలో ప్రముఖ పాత్రను వహించిన తెలుగు బిడ్డ ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పోరాట పటిమ, ఆత్మ నిర్భరత యువతకు ఆదర్శనీయమని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. తొలుత ప్రకాశం పంతులు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## చవితి మండపాల బాధ్యత కమిటీ వారిది: ఎస్సై

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాల యొక్క బాధ్యత కమిటీ వారిదే అని ఎస్సై టి అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల కమిటీ సభ్యులతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వినాయక చవితి అనుమతులు కోసం సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలి. కరెంట్, ఫైర్ అధికారులు నుండి అనుమతులు తీసుకోవాలని అన్నారు. మైక్ పర్మిషన్, ఆన్లైన్లో అప్లై చేసిన పర్మిషన్ కమిటీ సభ్యుల వద్ద ఉండాలి అని ఆయన అన్నారు. వినాయకుడు నిమజ్జనం సమయంలో ఎటువంటి గొడవలు జరగకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలి. కావాలని గొడవలు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులకు తెలిపారు.

## లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి: కె.శ్యాంబాబు



బాపట్ల, మేజర్‌న్యూస్: వచ్చే నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ కె శ్యాంబాబు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయన్నారు. బాపట్ల కోర్టులో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల కేసులు విరుపక్షాల కక్షిదారులు మధ్య సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కరించబడతాయని తెలిపారు. బాపట్ల న్యాయస్థానాల పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని తమ వివాదాలను శాంతియుతంగా రాజీ చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు.



## నగరం దేవస్థానంలో సుదర్శన హెూమం

నగరం, మేజర్‌న్యూస్ : ఎలాంటి ఆర్థిక వనరులులేని దేవాలయం తీర ప్రాంతంలో ఓ పుణ్య క్షేత్రంగా భాసిల్లుతుందని స్థానిక మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన నగరం –గిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నాంచారయ్య–రేణుకాదేవి దంపతులు సుదర్శన హెూమం నిర్వహించారు. దేవీ నవరాత్రులు సందర్భంగా పూజా కార్యక్రమాల నిర్వహణకు రూ.25 వేలు, అన్నదానానికి రూ.10,116లు నగదు అందజేశారు. దేవస్థానం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు నాంచారయ్య దంపతులను సత్కరించి, భక్తులకు అన్నవితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యల్లాప్రగడ సీతాపతి, జొన్నా శివసాంబయ్య, మట్ట శ్రీనివాసరావు, మరకా సాయినాగరాజు, సిహెచ్‌విఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం చిన్న పత్రికలకు నష్టం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం అందించనున్న అక్రిడిటేషన్ల నిర్ణయం చిన్న పత్రికలకు నష్టం వాటిల్లుతుందని కాపు ఉద్యమ నేత వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడు కు బహిరంగ లేఖ రాశారు. శనివారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అక్రిడిటెషన్ మీద తీసుకున్న నిర్ణయం వల్ల నాన్ ఎంప్యానల్ మెంట్ పత్రికలకు అన్యాయం జరుగుతున్నదని, చిన్న పత్రికలను, బడుగు బలహీన వర్గాలకు చెందిన జర్నలిస్ట్‌లను అణచి వేసే కుట్ర అని సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు. సమాచార ప్రసార శాఖ కమిషనర్ ఆఫీసులో గత ప్రభుత్వంలో పెత్తనం చేసిన కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉన్నదని,కావున వెంటనే ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలని కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. జర్నలిస్టు అక్రిడేషన్ కొరకు వంద నిబంధనలు ఎందుకు, రాజకీయ నాయకులకు లేని నిబంధనలు జర్నలిస్టులకు ఎందుకు జర్నలిస్టులకు డిగ్రీ అరాతో తప్పనిసరిగా ఉండాలని ప్రభుత్వం పేర్కొనడం సరికాదని, ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అవినీతి అంతం చేసేందుకు పోరాటం చేసి జర్నలిస్టులకు ఇన్ని నిబంధనలు పెట్టడం సరికాదని శ్రీనివాసరావు పేర్కొన్నారు. చిన్న పత్రికలకు అనేక రాయితీలు ఇవ్వాలని,జర్నలిస్ట్‌లు ఆత్మగౌరవం నిలువెత్తు నిదర్శనం అని,అదే విధంగా తప్పుడు వార్తలను రాసే పత్రికల మీద కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

# అద్దంకి మండలంలో పొగాకు సాగు నిషేధం



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం లో పొగాకు సాగు నిషేధించినట్లు తహశీల్దార్ శ్రీ చరణ్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 2025–26 సంవత్సర కాలంలో పొగాకు సాగు చేయవద్దని,పొగాకు నర్సరీలు సాగు చేసేవారు కంపెనీ వారి మాటలు విని నర్సరీ లు సాగు చేస్తే పెట్టుబడులు నష్టపోవాల్సి ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం లో మండల టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా ,డివిజన్ మరియు మండల స్థాయి లో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడమైనదన్నారు. మండలం లో తహసీల్దార్, వ్యవసాయాధికారి సబ్ ఇన్స్పెక్టర్ మరియు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశం లో సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎర్రాయిము మాట్లాడుతూ గత ఏడాది పొగాకు సాగు చేసిన రైతులు నష్టం చవిచూడాల్సి వచ్చిందని ఆ సమయం లో ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేపట్టారని,ఇంకా రైతుల వద్ద పొగాకు నిల్వలు అధికం గా ఉన్న దృష్ట్యా ఈ సంవత్సరం పొగాకు సాగు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్ నరసింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమైన జీవనం




చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: పరిసరాలతో పాటు గృహాలలో కూడా పరిశుభ్రత పాటిస్తేనే ప్రజలు ఆరోగ్యపరంగా ఉంటారని చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ జీ శకుంతల అన్నారు.శనివారం దుండి పాలెం గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల పరిధిలోని తల్లులకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూపర్వైజర్ శకుంతల పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ ఆగస్టు నెలలో మాన్సూన్ హై జీన్ పేరుతో మలేరియా డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులకు కారణమైన దోమల నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తల్లులకు వివరించారు. అంగన్వాడి కార్యకర్తలు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. పంచాయతీ సిబ్బంది,అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పరిసరాల శుభ్రత పై ఫ్లై కార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ ంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, డిజిటల్ అసిస్టెంట్ సరిత,వెల్ఫేర్ సౌజన్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సురేష్ బాబు,ఏఎన్ఎం విజయ కుమారి ప్రస్తుత శాఖ అధికారి ఫరీద్ అహ్మద్, అంగన్వాడి కార్యకర్తలు నాగేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ, అనూష, ఆశా కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 13న లోక్ అదాలత్

రేపల్లె, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 13న చేపట్టబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ఎస్.పి.డి వెన్నెల తెలిపారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక కోర్టు ప్రాంగణంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెన్నెల మాట్లాడుతూ ప్రతి ఒక్క కక్ష దారులను చైతన్యపరిచి ఈ లోక్ అదాలత్ విశిష్టతను వారికి తెలియపరచాలని కోరారు. ప్రతి న్యాయవాది కూడా కేసులలో రాజీమార్గంగా పరిష్కారం అయ్యే వాటిని పరిష్కారం మార్గం చూపాలని ఆమె కోరారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి వి దివ్య సాయి శ్రావణి, రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకటగిరిధర్ కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు, ఎస్సై రాజశేఖర్, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.




## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్ : మండలంలోని చందోలు గ్రామంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీడీఓ ఇంచార్జి ఎలీషా బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత, సర్పంచ్ గౌరిదేవి విజయ్ కుమారి మునీర్, ఆయుష్ శాఖ వైద్యురాలు షారోనా మండల అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, డ్వాక్రా యానిమేటర్లు, మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ ఆవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర



అద్దంకి, మేజర్‌న్యూస్ : ఏఎంసి ఆవరణలో శనివారం సాయంత్రం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగస్టు మాసంలో వర్షాకాల పరిశుభ్రత, వర్షాకాల సంబంధిత వ్యాధుల నివారణ ప్యూహాలు మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చెట్లు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏ ం సి కార్యదర్శి సూర్యప్రకాష్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మంద నాగేశ్వరరావు, సిబ్బంది మరియు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 24 ఆగస్టు 2025


# టంగుటూరి ప్రకాశం పంతులు నేటితరానికి ఆదర్శం

## సిఐ సుబ్బారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.రాహుల్ – ఘనంగా ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్వాతంత్య్ర ఉద్యమ పోరాటంలో బ్రిటిష్ తుపాకీకి గుండె చూపిన ధైర్యశాలి, వారాలు గడుపుతూ చదివి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహోన్నతుడు, ఆయన అకుంఠిత ధైర్య సాహసాలకు, అసమాన త్యాగని రతికి నిలువెత్తు నిదర్శంగా నిలిచిన టంగుటూరి ప్రకాశం పంతులు నేటి తరానికి ఆదర్శమని చీమకుర్తి సీఐ ఎం సుబ్బారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి రాహుల్ పేర్కొన్నారు. ప్రకాశం పంతులు సేవా సమితి ఆధ్వ ర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి చీమకుర్తి సీఐ సుబ్బారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బి రాహుల్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు..

**పలు సేవా కార్యక్రమాలు...**

టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని ప్రకా శం పంతులు సేవా సమితి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాటిమీదపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రి అంద జేశారు.ప్రకాశం పంతులు సేవా సమితి నాయకులు సి. హెచ్.రమేష్ బాబు, సి.కమల మోహన్‌రావు, సిహెచ్. ప్రసాదరావు, ఆర్. సీతాపతి రావు, ఫణి కుమార్ పాల్గొన్నారు.

## భారీ ర్యాలీగా ఒంగోలు తరలిన కనిగిరి సిపిఐ నేతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా శనివారం ఒంగోలులో నిర్వహించిన బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గం సిపిఐ నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల కార్యకర్తలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు భారీగా తరలి వెళ్లారు. వివిధ వాహనాలలో జెండాలు పటాకాలు పట్టుకుని ఊరేగింపుగా వారు ఒంగోలు చేరుకున్నారు. ఈ సందర్భంగా కనిగిరి ప్రాంతంలో మృతి చెందిన సిపిఐ ఉద్యమ వీరుల స్మారక స్థూపాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటుచేసి, ఉద్యమ త్యాగాలకు నివాళులర్పించారు. నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ యాసిన్ ఎర్రజెండా ఎగురవేసి ర్యాలీకి నాంది పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు పార్టీ శక్తిని మళ్లీ ప్రజల్లోకి చొప్పించేందుకు, సామాజిక న్యాయం, రైతు, కార్మిక హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటాలకు దిశానిర్దేశం చేస్తాయి అని అన్నారు. సిపిఐ కార్యకర్తల ఉత్సాహం, ప్రజా సంఘాల బలమైన మద్దతు రాష్ట్ర మహాసభలకు నూతన శక్తిని అందిస్తోందని నాయకులు తెలిపారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలో గణేష్ నిమజ్జనానికి సంభందించి ఎన్.గొల్లపల్లి, పునుగోడు రిజర్వాయర్లను ఎస్సై టి.శ్రీరామ్ శనివారం సందర్శిం చారు. గణనాథుల శోభాయాత్ర రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. నిమజ్జనానికి చెరువులు వద్ద రహ దారికి ఇరువైపుల చెట్లు తొలగించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పంచాయితీ కార్యదర్సులకు సూచించారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి అపశృతులు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు .పోలీసు వారి సూచనలు పాటించి గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంట పంచాయితీ కార్యదర్సులు, టీడీపి నాయకులు శ్రీనివాసులు, ఓబులా రెడ్డి ఉన్నారు.

## విద్యార్థులందరూ ఒకే లక్ష్యంతో చదవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజు, అధ్యక్షతన చదువు ప్రాముఖ్యత పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా చిన్ని సేవాసంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమ శిక్షణతో ఒక లక్ష్యంతో చదవాలని అన్నారు విద్యార్థులు అందరూ ఫోన్‌కు దూరంగా ఉండా లని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు యంబాలరాజు, మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మంచి పవర్తన కలిగి ఉన్నత లక్ష్య సాధన కోసం కష్టపడి చదవి మంచి భవిష్యత్తు కలిగి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకోని రావాలి అన్నారు. భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఓ.రవి శేఖర్ రెడ్డి, మాట్లాడుతూ స్పేస్ గురించి విద్యార్థులకు వివరించారు. విద్యా ర్థులకు కష్టపడి చదివే అలవాటు పెంపోదించు టకు విద్యార్థులు చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటి సభ్యుడు మహేష్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.బాలరాజు, చిన్ని సేవా సంస్థ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్, సోసైటి సభ్యుడు మహేష్ నాయక్, ఉపాధ్యా యులు కోటి, మోహన్, నరసింహారావు, హేమలత, రాజశేఖర్ రెడ్డి, రమేష్ బాబు, కిషోర్, బ్రహ్మం పాల్గొన్నారు.

## ‘స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర’ కార్యక్రమం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలో “స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా ఆగస్టు నెలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు మాన్సూన్ హైజీన్ అనే కార్యక్రమంలో భాగంగా పట్టణం నందు పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రం చేయటము మరియు వర్షాకాలం ముందు వచ్చు అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడం జరిగినది మరియు పట్టణంలో జడ్పీ హైస్కూల్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్యమరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ సెక్రటరీలు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీ



ఉలవపాడు,మేజర్‌న్యూస్: మండలం లోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా ఒ ఫారం లేని దాదాపు 2లక్షల సరుకు అమ్మకాలు నిలిపివేయడం జరిగిందని కావలి సబ్ డివిజన్ తనిఖీ అధికారి ఎడిఎ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు సరైనపత్రాలు కలిగివుండాలని, ఎరువులు పురుగుమందులను నిర్ణయించిన ధరకు మించి అమ్మరాదని, నిర్లక్ష్యం వహించినట్లైతే ఎఫ్.సి.ఓ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుని లై సెన్స్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. వీరి వెంట కందుకూరు, ఉలవపాడు వ్యవసాయాధికారులు అబ్దుల్ రహీం, విజయకుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడుశాఖ గ్రంథాలయంలో గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు అధ్యక్షతన టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా టంగుటూరుప్రకాశం పంతు లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## మహిళా ప్రాంగణంలో ఉచిత కంప్యూటర్ కోర్సు శిక్షణ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళా ప్రాంగణంలో ఉచిత కంప్యూటర్ కోర్సు శిక్షణా తరగతులు జరగనున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జే.రవితేజ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15నుండి 45 సంవత్సరాలు లోపు గల మహిళలు ఈ ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణా తరగతులకు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని రవితేజ యాదవ్ కోరారు. శిక్షణ పూర్తి అయిన తదుపరి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్టు జిల్లా అధికారి రవితేజ యాదవ్ పేర్కొన్నారు. వివరాలకు 9963005209 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## మండల రైతులకు మండల ఏవో సూచనలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో ఎరువులు అందుబాటులో ఉన్నవి యూరియా -75 మెట్రిక్ టన్స్, డిఏపి -13 మెట్రిక్ టన్నులు కాంప్లెక్స్-25 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని ఎరువులు కి కొరత లేదని కనుక మండల రైతులందరూ వీటిని సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని మండల ఏవో సరిత రైతులకు సూచించారు. ఫెర్టిలైజర్ షాప్‌లో మండల తహసిల్దార్, ఏవో, పోలీసు శాఖ టీమ్స్‌గా ఏర్పడి తనిఖీ చేయడం జరుగు తుంది. ప్రైవేట్ డీలర్ షాపుల యజమానులు యూరియా అధిక రేటుకు అమ్మకూడదని ఈ సందర్భంగా హెచ్చ రించారు. రైతులు యూరియా అధికంగా కొనుగోలు చేయవద్దని ఎంతవరకు అవసరమో అంత మాత్రమే కొనుగోలు చేసుకోవాలని ఏవో సూచించారు.

## 26న మండల సర్వసభ్య సమావేశం

సంతమాగులూరు మేజర్‌న్యూస్: 26వ తేదీన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎండిఓ జ్యోతిర్మయి తెలిపారు ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఏనుభర్ల యలమంద అధ్యక్షతన ఈ సమా వేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి అన్ని శాఖల అధికా రులు సమగ్ర సమాచారంతో హాజరుకావాలని ఆయన కోరారు.

## వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి: సిఐ



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ వారు పోలీసు వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ కె.వెంకటరావు ఎస్సై మేదరమెట్ల పట్టాభిరామయ్య తెలిపారు విగ్రహాలను ప్రధాన రహదారులపై ఏర్పాటు చేయరాదని వారు తెలిపారు ప్రతి విగ్రహానికి సింగిల్ విండో విధానం ద్వారా అప్లై చేసుకోవాలని తరువాత పోలీసు వారు పరిశీలించి ఒక క్యూ ఆర్ కోడు ఆ క్యూ ఆర్ కోడును కాపీ తీసి విగ్రహం వద్ద అంటించుకోవాలని తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రతి విగ్రహానికి ఐదుగురు సభ్యులు కమిటీగా ఏర్పడి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేసేది ఎప్పుడు నిమజ్జనం చేసేది తదితర సమాచారాన్ని పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని ఎస్సై మేదర మెట్ల పట్టాభిరామయ్య తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## సెప్టెంబర్ 2న దర్శిలో జాబ్ మేళా

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో భారీగా జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2న దర్శి పట్టణం, కురిచేడు రోడ్‌లోని పీ.టి.ఎస్. కన్వెన్షన్ సెంటర్ లో ఈ జాబ్ మేళా నిర్వహించబడనుంది. ఈ మేళాలో ఐటి, ఐటిఇఎస్, మాన్యుఫాక్చరింగ్, బీఎఫ్ఎస్ఐ, మెడికల్, ఫార్మాస్యూటికల్, రిటైల్, టెలికాలింగ్ రంగాలకు చెందిన పలు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు పాల్గొని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించనున్నాయి. 10వ, 12వ, ఐటిఐ, బి.టెక్, గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, పురుషులు, మహిళలు, 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయసు గలవారు,ఫ్రెషర్స్ అయినా లేదా అనుభవజ్ఞులైనా ఈ జాబ్ మేళాలో పాల్గొని తగిన ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజక వర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ జాబ్ మేళా ఎంతో ఉపయోగపడు తుంది. ఈ అవకాశాన్ని ప్రతి అభ్యర్థి తప్పక వినియోగిం చుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో జె.రవితేజ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి, ఈ.శ్రీనివాసచారి, హెచ్ఆర్, ఎమ్.ఐ.ఎస్ దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, దొనకొండ టౌన్ టిడిపి అధ్యక్షులు షేక్ తోహీద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామిత్వ సర్వే పనులను వేగంగా పూర్తి చేయాలి: కలెక్టర్



సూర్య ప్రతినిధి బాపట్ల: స్వామిత్వ సర్వే పనులను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. స్వామిత్వ సర్వే, పి 4 అమలు, ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయం వంటి అంశాలపై డివిజన్ మండల స్థాయి అధికారులతో శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం ద్వారా మాట్లాడారు. స్వామిత్వ సర్వేలో డ్రోన్ చిత్రాలను పిపిఎం ఆధారంగా కొలతలు సరి చూడాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. స్వామిత్వ సర్వేలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను క్యూజిఐఎస్ సాఫ్ట్ వేర్ అనుసంధానంతో పరిష్కరించాలన్నారు. డ్రోన్ సర్వే, సర్వేర్లతో చేపట్టే ఫిజికల్ సర్వేలో తారతమ్యాలు లేకుండా చూడాలన్నారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిశీ లించి, పరిష్కార మార్గం చూపాలన్నారు. పంచా యతీ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాల న్నారు. చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, చిన్నగంజాం, రేపల్లె, కర్లపా లెం, పి.వి పాలెం, పర్చూరు, మార్టూరు, చెరు కుపల్లి, రేపల్లె, నగరం, చుండూరు మండలాల్లో స్వామిత్వ సర్వే ఆశించిన స్థాయిలో జరగడంలేదని అసహనం వ్యక్తం చేశారు.

# దర్శి అభివృద్ధిలో వ్యాపారులదే కీలకపాత్ర: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి అభివృద్ధిలో చిరు వ్యాపారుల పాత్ర కీలకమని వారిని ఇబ్బందులకు గురి చేసే ఉద్దేశం వద్దని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు.ఆక్రమణల తొలగింపుల నేపథ్యంలో శనివారం వ్యాపారులు మున్సిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులతో దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆక్రమణలు తొలగింపు పేరుతో వ్యాపారులను నష్టపెట్టవద్దని వ్యాపారుల ప్రయోజనాలకు ప్రాధాన్యత నివ్వాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ స్పష్టం చేశారు. అభివృద్ధిలో వ్యాపారుల పాత్ర కీలకమని ఆమె వివరించారు. అయితే పెరుగుతున్న నగరం మున్సిపాలిటీగా రూపుదిద్దుకున్న క్రమంలో దర్శి అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అందరూ సహకారంతో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలని ఈ మీటింగ్ ఏర్పాటు చేసినట్లు డాక్టర్ లక్ష్మీ వ్యాపారులకు వివరించారు. వ్యాపారుల ప్రయోజనాలకు కాపాడుతూనే అభివృద్ధి ముందుకు తీసుకు వెళ్లాలని అధికారులను సూచించారు. గడియార స్తంభం సెంటర్లో ఆక్రమణలతో కొంత ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతున్న విషయం వాస్తవమని అందుకు వ్యాపారులు కూడా సహకరించి తమ తోపుడుబండ్లను ముందుకు వచ్చిన షాపులను వెనక్కి పెట్టుకొని అధికారులకు సహకరించి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతలో మేము సైతం అంటూ ముందుకు రావాలని ఆమె కోరారు. డ్రైన్ దాటి ఎవరు ముందుకు పెట్టుకోవద్దని మీ అందరి తరపున అధికారులను నేను ఒకటే కోరుతున్నానని ఎవరిని ఆక్రమణల పేరుతో విధ్వంసం వద్దని స్వచ్ఛందంగా డ్రైను వెనక వైపునే వ్యాపారాలు తమ వ్యాపారాలు కొనసాగిస్తారని హామీ ఇస్తున్నట్లు వ్యాపారుల హర్షద్వానాల మధ్య ప్రకటించారు. మీ అందరి అభిప్రాయాలను పరిగణలో తీసుకొని ఆ క్రమంలో తొలగింపు జరుగుతుందని కాలవలు దాటి ముందుకు మాత్రం దయచేసి రావద్దని మీ తరపున నేను అండగా ఉంటానని డాక్టర్ లక్ష్మీ హామీ ఇచ్చారు. వ్యాపారులు తమ సాధక బాధకాలను గతంలో జరిగిన ఆక్రమణలు తొలగింపులో తప్పిదాలను తెలియజేశారు. దీనిపై డాక్టర్ లక్ష్మి సానుకూలంగా స్పందించి వ్యాపారుల ప్రయోజనాల కోసం నేను నిలబడతామని మీ తరపున మీ ప్రతినిధిగా ప్రజల ప్రయోజనాలు కాపాడటమే తనకు ముఖ్యమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఎస్.ఐయం.మురళి, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ వై.మహేష్, సంఘసేవకులు జి.వి.రత్నం, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా తదితరులు ఉన్నారు.

## ప్రకాశం పంతులు 153వ జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత “స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వర్ణాంధ్ర 2047 సంకల్పంలో భాగంగా గిద్దలూరు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. మొదటగా మున్సిపల్ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని, ప్రజా సంక్షేమే ఊపిరిగా బతికిన అసలైన ప్రజా నాయకుడు, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన రైతు బాంధవుడు ప్రకాశం అని కొనియాడారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలదుగు బాలయ్య, కమిషనర్ ఈవి రమణబాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, పట్టణ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా 79 వ అమావాస్య హోమం

పిట్టలవానిపాలెం మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయంలో ప్రతినెలా జరుగు అమావాస్య దివ్య హోమ కార్యక్రమాలు శ్రావణమాసం ఆఖరి శుక్రవారం రోజున 79 వ హోమ కార్యక్రమాలు అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి శ్రావణ స్కంద మాతగా ప్రత్యేక అలంకరణ జరుపబడినవని తెనాలికి చెందిన వేద పండితులు ఈ హోమ కార్యక్రమాలను జరిపించామని ఈ సందర్భంగా తెనాలికి చెందిన డాక్టర్ రంగిశెట్టి రమేష్ కుమార్ శ్రీ అమ్మవారు మీద భక్తిశ్రద్ధలతో"ఉయ్యాల పాట రచించి స్వరకల్పన చేసి సొంత ఖర్చులతో రికార్డు చేయించి పూర్ణాహుతి సందర్భంగా సందర్భంగా ప్రముఖ న్యాయవాది విన్నకోట సత్య ప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దేశిరాజు చంద్రశేఖర ప్రసాదుచే ఆవిష్కరింప బడినది.అలయ తరపున ప్రత్యేక జ్ఞాపికతో రమేష్ కుమార్ ను సత్కరించా మని దేవస్థానం ఈవో జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏడాది పాటు పొగాకు సాగు నిషేధం జీవో విడుదల



సూర్య ప్రతినిధి బాపట్ల: బ్లాక్ బర్లీ, వైట్ బర్లీ పొగాకు పంట సాగును తాత్కాలికంగా నిషేధించినట్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆ మేరకు జిఓ ఆర్ టి నెంబర్ 740 ఉత్తర్వులను ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిందన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి శనివారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు పొగాకు సాగు నిషేధించినట్లు కలెక్టర్ ప్రకటించారు. రైతులంతా ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం బ్లాక్ బర్లీ పొగాకు సంక్షోభంలో ఉన్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం తాత్కాలికంగా నిషేధాజ్ఞలు విధించిందన్నారు. ఈ విషయాలపై అన్ని గ్రామాలలో టామ్ టామ్ వేయించాలన్నారు. పొగాకు పంట వేయకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఎన్ఫోర్స్మెంట్ టీములను నియమించామన్నారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి, లా అధికారి పనిచేస్తారన్నారు. నియమించిన బృందాలు క్షేత్రస్థాయిలో నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఒక్క ఎకరా పొగాకు పంట వేయకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ శాఖ అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులపై ఉందన్నారు. ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు, ఏడి అన్నపూర్ణ, ఆర్డీవోలు, తహసిల్దార్లు, పోలీస్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సచివాలయాల వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌ను ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఓంకార్ తనిఖీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ముండ్లపాడులోని గంజి వీరభద్రయ్య జడ్పీ హైస్కూల్ ఆవరణలోని ఎస్సీ వెల్ఫేర్ హాస్టలను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ భవనము మరమ్మత్తులు పూర్తి కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టి పూర్తిస్థాయి హాస్టల్ భవనం త్వరలో అందుబాటులోనికి తీసుకురావా లని ఆదేశించారు. విద్యార్థులకు సరైన వసతి భద్రత కల్పిం చవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. భోజన వసతి, సౌకర్యముల గురించి విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో 120 మంది హాస్టల్ విద్యా ర్థులు, ఇన్చార్జి వార్డెన్ ఆంజనేయులు, ఇద్దరు వాచ్మెన్లు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండును సందర్శించిన రీజనల్ మేనేజర్ సత్యనారాయణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం ఆర్టీసీ బస్టాండును శనివారం ఆర్టీసీ ఒంగోలు రీజినల్ మేనేజర్ గద్దం సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండు ఆవరణను పరిశీలించి నీటివసతి, మరుగుదొడ్ల నిర్వహణ, ప్రయాణికులకు సంభందించి బస్సులరూట్ల వివరాలు గురించి అడిగివిధంగా ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళాశక్తి పధకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్.యం మాట్లాడుతూ ప్రయాణికులకు



అవసరమైన అన్నివసతులు రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు అవసరమైన పక్షంలో బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సులు నడుపుతామని మహిళాశక్తి మహిళల ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం విజయవంతం అయినట్లు ఆర్.యం అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జి.సత్యనారాయణ, కనిగిరి డిపోమేనేజర్ మహమ్మద్ సయనాబేగం, యస్‌టిఐ ఫణికుమార్, స్థానిక ఆర్టీసీ సిబ్బంది వై.నారాయణ తదితరులు ఉన్నారు.





# ప్రజల సంక్షేమాభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: మీలో ఒకరిగా మీతో ఉంటూ మీ సేవకురాలుగా మీకు సేవ చేస్తాను అని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మున్సిపల్ పరిధిలోని కొత్త రెడ్డిపాలెం ఏడవ వార్డులో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో దరిశి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. కొత్త రెడ్డిపాలెం మొత్తంలో అన్నీ బజార్లు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి తహసీల్దార్ శ్రవణ్ కుమార్, ఎస్. ఐ మురళి, దర్శి మున్సిపల్ కమీషనర్ వై. మహేష్, రెవిన్యూ, మున్సిపల్, మెప్మా అధికారులతో కలిసి పర్యటించి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు గ్రామస్తులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ... చేయి చేయి కలుపుదాం, మన ఇంటి నుండి, మన ఊరు, మన నియోజకవర్గం, మన ప్రాంతం బాగు చేసుకుందాం. ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించు కుందాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. కొత్త రెడ్డిపాలెంలో అనేక సమస్యలను ప్రజలు మా దృష్టికి తెచ్చారని వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హామీ ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ కాలువలలో చెత్త పేరుకు పోతుందని, డ్రైన్ ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉందని పలువురు తమ దృష్టికి తెచ్చారన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న డ్రైన్ ల నిర్మాణానికి అంచనాలు రూపొందించి నిర్మాణాలు చేపట్టాలని కూడా కోరారు. అదేవిధంగా స్మశాన వాటిక సమస్య, ఇళ్ల స్థలాల సమస్య, పెన్షన్ల సమస్య, మంచి నీటి సమస్య వంటి పలు సమస్యలను ప్రజలు తమ దృష్టికి తెచ్చారని వాటిని పరిష్కరించే దశగా ముందుకు వెళతామని ఆమె వివరించారు. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో రాజకీయాలకతీతంగా, కులమాతాలకతీతంగా, వర్గవైశ్యమ్యాలను పక్కనపెట్టి అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం. ప్రజలందరూ మన ప్రభుత్వాన్ని ఆదరించాలని దీవించాలని ఆమె పిలుపునిచ్చారు. నేను మీ అందరికీ హామీ ఇస్తున్నాను, మీలో ఒకరిగా మీ సేవకురాలుగా మీతో ఉంటూ మీకు సేవ చేస్తానని మరొక్కసారి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా మరియు కొత్తరెడ్డి పాలెం టిడిపి నాయకులు ఎరువ సుబ్బారెడ్డి, ఆవుల రమణా రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గొర్రె సుబ్బారెడ్డి, కౌన్సిలర్ వి. సి.రెడ్డి, రాంగిరి, నక్క రంగా-చంద్ర, వివిధ హెూదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్,బూత్ ఇంచార్జిలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## పుల్లా బ్లెస్సీ జాయ్‌కి డిఎస్సీలో రాష్ట్ర సెకండ్ ర్యాంక్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డిఎస్సీ ఫలితాల్లో మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన పుల్లా బ్లెస్సీ జాయ్‌కు రాష్ట్రస్థాయిలో ఇంగ్లీష్ టిజిటిలో సెకండ్ ర్యాంక్ సాదించింది అదేవిదంగా జోనల్ స్దాయిలో ప్రదమ ర్యాంక్ సాదించింది. స్కూల్ అసిస్టెంట్స్ విభాగంలో జిల్లాస్దాయిలో ఆరవస్దానం దక్కింది బ్లెస్సీజాయ్ తల్లి సుచరిత నాగులుప్పలపాడు మండలం ఒమ్మెవరం గ్రామంలో ప్రాదమిక పాఠశాలలో ఉపాద్యా యరాలుగా పనిచేస్తున్నారు తండ్రిపి ముత్యాలయ్య ఒంగోలులో ప్రయివేట్ కళాశాలలో అద్యాపకులుగా పనిచేస్తున్నారు బ్లెస్సీ జాయ్‌కు తల్లిదండ్రుల ప్రోత్సహం ఉంది.

మైసూర్‌లో బిఏ బిఇడి పూర్తి చేసింది గతంలో పిజి సెట్‌లో 89 మార్కులు సాదించి రాష్ట్ర రెండవ ర్యాంకు సాదించింది బ్లెస్సీ జాయ్ రాష్ట్ర, జోనల్, జిల్లా స్దాయిలో మంచి ప్రతిభ కనపరచి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావడంతో సిపిఎం మండల శాఖ, యుటిఎఫ్ మండల శాఖ అభినందనలు తెలిపారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్, అధికారులు





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వినోదరాయుణిపాలెం గ్రామంలో జడ్పీ హైస్కూల్ వద్ద క్రి.శే. టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవల ను ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ చిరంజీవి, డిప్యూటీ డి.ఈ.ఓ. చంద్రమౌళి, డి.ఆర్.డి.ఏ పీడీ నారాయణ, ఎంపీడీఓ తెళ్ళ రవి కుమార్, తాసిల్దార్ ప్రవీణ్, ప్రిన్సిపాల్, మండల పార్టీ అధ్యక్షులు తెళ్ళ మనోజ్ కుమార్, మండల సెక్రటరీ కాకర్ల లక్ష్మి వరప్రసాద్, ఏ.ఏం.సీ. డైరెక్టర్ కొనిజేటి ధనుష్, క్లస్టర్ ఇంచార్జి ఈదర నాని, ఏడుగుండ్ల వెంకటేశ్వర్లు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జాన్సన్, వెంకటేశ్వర్లు, నాగరాజు, శివ, స్వర్ణ కిషోర్, నన్నూరు శ్రీనివాసరావు, నాగార్జున రెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముఖంలో చిరునవ్వే మా లక్ష్యం

### ఎక్కడా యూరియా కొరత లేదు

### రైతులకు యూరియా పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: రైతు భవిష్యత్తు భద్రతే తమ కర్తవ్యమని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం పామూరు మండలంలోని వగ్గంపల్లి, దాదారెడ్డిపల్లి గ్రామ సచివాలయాలలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు రైతులకు యూరియాను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కనిగిరి ఏఎంసీ పరిధిలో ఎక్కడా యూరియా కొరత లేదు. రైతు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ముందుగానే నిల్వలను సిద్ధం చేసాం. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక శ్రద్ధ వల్లే రైతు ఇబ్బందులు పడకుండా ఎరువులు సమయానికి అందుతున్నాయి. రైతు ముఖంలో చిరునవ్వే మా నిజమైన విజయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చావా సుబ్బారావు, దేవన బోయిన సుబ్బయ్య, బైరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కల్లూరి తిరుపతయ్య, బద్దిపూడి మార్కు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు మనీషా, లుబ్నా, పారా వెంకటేశ్వర్లు, ఎలికా నాగశేషులు, ముక్కు తిరుపతయ్య గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో సాఫ్ట్‌స్కిల్స్‌పై విద్యార్థులకు అతిథోపన్యాసం



వేటపాలెం, మేజర్‌న్యూస్: స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు బి.టెక్ సి.యస్.ఇ విభాగము ఆఖరి సం. విద్యార్థులకు సాఫ్ట్ స్కిల్స్‌పై గెస్ట్ లెక్చర్‌ను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్తముగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ గెస్ట్ లెక్చర్ కార్యక్రమానికి శ్రీకృష్ణనన్, ప్రెసిడెంట్ న్యూమెంటికా, యల్‌యల్.సి, యన.యస్.ఎ, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జోజునా ప్రెవేట్ లిమిటెడ్ విచ్చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలిపారు. సాఫ్ట్ స్కిల్స్ ఫర్ ఎ సీమ్‌లెస్ ట్రిన్సిషన్ ఫర్ ఎకడమియా టు ఇండస్ట్రి అనే అంశంపై విద్యార్థులకు అతిదోపన్యాసము చెసినట్లు తెలిపారు. శ్రీకృష్ణనన్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంపొందించుకోవాలి, ప్రస్తుతము జాబ్ మార్క్‌ట్ లో ఉన్నత ఉద్యోగ అవకాశాలు ఎలా ఉన్నాయి, మార్కెట్‌లో ఉన్నతమైన వాటిని ఎలా పొందాలి, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ టూల్స్ ఎలా ఉపయోగి ంచాలి, అనే వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు సి.యస్.ఇ విభాగాధిపతి డా.పి.హరిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.యస్.ఇ విభాగ అధ్యాపకులు, ఆఖరి సం.చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మండల నూతన కమిటీ ఎన్నిక

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆరు మండలాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపిలోని కామేపల్లి రోడ్డులో సీతారామకళ్యాణ మండపం నందు నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రా ష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పులివెందుల ఎమ్మెల్సీ, జోనల్ ఇన్చార్జి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల



కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటిలో కొండపి మండల పార్టీ అధ్యక్షులుగా కొర్రపాటి వీరబోగు వసంతరాయుడు, పొన్నలూరు మండల పార్టీ అధ్యక్షులుగా అనుమోలు సాంబ శివరావు, సింగరాయకొండ మండల పార్టీ అద్యక్షులుగా మించల బ్రహ్మయ్య, మర్రిపూడి మండల పార్టీ అధ్యక్షులుగా గోపిరెడ్డి శ్రీనివా సులరెడ్డి, టంగటూరు మండల అధ్యక్షులుగా మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, జరుగుమల్లి మండల అధ్యక్షులుగా పోకూరి రవీంద్రబాబు ను ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అయిన పార్టీ అధ్య క్షులు అందరూ మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు తెలిపారు. ఎన్నిక మండల పార్టీ అద్యక్షులు మంత్రికు, దామచర్ల సత్యకు. భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డికి కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అటకాల స్వాములు, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు మోదీ దాసోహం



**నక్సలైట్ల అంతం పేరుతో గిరిజనుల హత్యలు**
**రాజ్యాంగ వ్యవస్థలు నిర్వీర్యం**
**ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాటం ఆగదు**
**సిపిఐ రాష్ట్ర మహాసభల్లో జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయంగా దేశాల మధ్య ఘర్షణలు సృష్టించి ఇరుదేశాలకు ఆయుధాలు సరఫరా చేసి యుద్ధాలను ప్రోత్సహిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కి భారత ప్రధాని నరేంద్ర మోది దాసోహం అయ్యాడని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ విమర్శించారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోకూడదని టారిఫ్‌లు పెంచుతామని భారత దేశాన్ని బ్లాక్ మెయిల్ చేస్తుంటే ఎందుకు ప్రశ్నించడం లేదని మోది సమాధానం చెప్పాలి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు నగరంలో శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. నగరంలోని పురవీధులలో ఎర్రసైన్యం మహా ప్రదర్శన నిర్వహించింది. అనంతరం గుజ్జుల యలమందారెడ్డి సరళాదేవి ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ముందుగా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బహిరంగ సభను ఉద్దేశించి కే.నారాయణ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోది 11 సంవత్సరాల్లో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న కోట్లాది ఉద్యోగాలను ఊడగొట్టారని మండిపడ్డారు. సామాన్యుడు వాడే చెప్పులపై జీఎస్టీని పెంచిన ఘనత మోది కే దక్కుతుంది అన్నారు. మోది అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం, నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయి అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో కూడా దొంగ ఓట్లు ద్వారానే కేంద్రంలోని బిజెపి అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం బిజెపికి అమ్ముడుపోయిందన్నారు. దీనిపై సాక్షాలతో సహా దొంగ ఓట్లను బయటపెట్టిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి నోటీసులు ఇస్తూ బెదిరించాలని చూస్తుందన్నారు. 32 మంది ప్రాణం త్యాగాలతో సాధించుకుందాం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పై చంద్రబాబు నాయుడు ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. రానున్న కాలంలో సిపిఐ పిలుపుమేరకు డబుల్ ఇంజన్ స్పీడ్‌తో ప్రభుత్వంపై ఇళ్ల స్థలాలకు పోరాటం సాగించాలని, అందుకు ప్రజలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాల నాగేశ్వరరావు, జె వి వి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, పి హరినాథ్ రెడ్డి, జి ఓబులేసు, పి రామచంద్రయ్య, జగదీష్, కే వి వి ప్రసాద్, జంగాల అజయ్ కుమార్, డేగ ప్రభాకర్, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పి జె చంద్రశేఖర్, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఒంగోలులో కదంతొక్కిన కామ్రేడ్లు

- అట్టహాసంగా సిపిఐ 28వ రాష్ట్ర మహా సభలు ప్రారంభం
-వేలాది మందితో నగరంలో మహా ప్రదర్శన
- ఆకట్టుకున్న రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు, ప్రత్యేక ఆకర్షణగా కళారూపాలు






ఒంగోలు, మేజర్‌న్యూస్: సిపిఐ రాష్ట్ర మహాసభల ప్రారంభం సందర్భంగా ఒంగోలు ఎరుపెక్కింది. కామ్రేడ్లు కదం తొక్కారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 28వ మహాసభలను పురస్కరించుకుని శనివారం ఒంగోలు నగరంలో నిర్వహించిన భారీ ప్రదర్శన సీపీఐ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వేలాదిమంది తరలివచ్చిన కార్యకర్తలు కదం తొక్కుతూ, పదం పాడుతూ మహాప్రదర్శనలో పాల్గొన్నారు. నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లోని మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన భారీ ప్రదర్శన కలెక్టరేట్, ట్రంకు రోడ్డు, అద్దంకి బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్ సెంటర్, కొత్త కూరగాయల మార్కెట్ మీదుగా సభా ప్రాంగణం వరకు సాగింది.

ఈ ర్యాలీకి రాష్ట్ర నలు మూల నుంచి సీపీఐ, ప్రజా సంఘాలకు చెందిన శ్రేణులు పోటాపోటీగా తరలివచ్చారు. నగరంలో ఎటు చూసినా ఎర్రజెండాలు, అరుణ పతాకాలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు, బ్యానర్లతో ఎరుపుమయ మైంది. కిలోమీటర్ల పొడవునా ముందుభాగాన సాగిన రెడ్‌షర్ట్ వాలంటీర్లు కవాతు, పార్టీ మహాసభల సంఖ్యను సూచిస్తూ 28 సీపీఐ పార్టీ పతాకాలతో సాగిన రెడ్‌ఫ్లాగ్ మార్చ్ ప్రజలను ఆకర్షించింది. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్రకార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణ మూర్తి, ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జల్లి విల్సన్, జి.ఈశ్వరయ్య, అక్కినేని వనజ, హరినాథరెడ్డి, రామచంద్రయ్య, కేవీవీ.ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, డేగా ప్రభాకర్, జగదీష్, సినీనటుడు మాదాల రవి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు ప్రదర్శన అగ్రభాగాన నిలిచారు. వివిధ జిల్లాలకు చెందిన సీపీఐ కార్యదర్శులు వారి జిల్లాలకు సంబంధించిన ప్రధాన డిమాండ్లతో కూడిన బ్యానర్లు చేబూని ఒక క్రమ పద్దతిలో ప్రదర్శనలో పాల్గొన్నారు. సీపీఐ, అనుబంధ ప్రజా సంఘాలకు చెందిన శ్రేణులు, వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన వారు కూడా ప్రత్యేక డిమాండ్లతో కూడిన బ్యానర్లతో ప్రదర్శనలో పాల్గొన్నారు. కంకి కొడవలి గుర్తుతో మహిళలు ధరించిన గొడుగులు, యంగ్ కమ్యూనిస్ట్ మార్చ్ పేరుతో యువజనుల ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. డప్పుల దరువు, కనకతప్పెట్లు, కోలాటాలతో పురవీధులు మారుమోగాయి. కొమ్ముల నృత్యాలు, దింసా నృత్యం, జానపద, గురవయ్యలు, వివిధ ప్రాంతాలకు, గిరిజన తండాలకు సంబంధించిన సంప్రదాయ నృత్యాలు ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సీపీఐ శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దాదాపు 1000 మంది ప్రజానాట్య మండలి కళాకారులు వంద డప్పులు, వంద పాటలు, వంద గొంతుకల ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. రెండు లైన్లుగా అత్యంత క్రమశిక్షణతో సాగిన ఈ ప్రదర్శనకు ముందుభాగాన భారత లౌకిక వ్యవస్థ, మత సామరస్యతను చాటిచెపుతూ హిందూ, క్రిస్టియన్, ముస్లింల వేషధారణ, మరోవైపు ప్రప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత లెనిన్ వేషధారణతో కూడిన ప్రజానాట్యమండలి కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

## గ్రాండ్ టిఐ హెచ్‌ఐవి, టిబి ఎస్‌టిఐ అవగాహన



దర్శి, మేజర్‌న్యూస్: గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో గ్రాండ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆదేశాలు మేరకు దిశా సహకారంతో విద్యార్థులకు గ్రాండ్ ఓ. ఆర్ డబ్ల్యు ఎస్ శిరీషా హెచ్‌ఐవి టీబీ వచ్చే మార్గాలు గురించి తెలియజేశారు. అలాగే హెచ్‌ఐవి పట్ల అపోహలు గురించి తెలియజేయడం జరిగింది. హెచ్‌ఐవి పట్ల ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండాలి అలాగే ఈ విషయాన్ని తెలియని వారికి తెలియపరచి అందరికీ అవగాహన కలిగించాలని తెలియజేయడం జరిగింది హెచ్‌ఐవి వ్యాధికి కంట్రోల్ చేసుకోవడానికి ఆర్ట్ మెడిసిన్స్ ఉండయని క్రమం తప్పకుండా మెడిసిన్స్ వాడినట్లయితే వారి యొక్క జీవన కాలం పెంపొందించుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీఎస్సీలో నాలుగు పోస్టులకు ఉత్తమ ర్యాంకులు సాధించిన ఇరువూరి హర్షిత



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వం నేడు ప్రకటించిన డీఎస్సీ మెరిట్ జాబితాలో కనిగిరి కి చెందిన ఇరువురి కృష్ణారెడ్డి, పద్మల కుమార్తె వెంకట హర్షిత ఒకేసారి 4 పోస్టులలో ఉత్తమ ర్యాంక్ లు సాధించింది. అసిస్టెంట్ -సోషల్ స్టడీస్‌లో జిల్లా ఫస్ట్1 ర్యాంక్ ,(2) స్కూల్ అసిస్టెంట్ -ఇంగ్లీష్‌లో 16 ర్యాంకు. (3)ఎస్జీటీలో 7 ర్యాంకు, (4)మోడల్ స్కూల్స్ పిజిటి జాబితాలో 4 ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా హర్షితను ఏపి ఎన్జీఓ సంఘం తాలూక అధ్యక్షులు పిల్లి వెంకట రమణారెడ్డి,హెడ్ మాస్టర్స్ సంఘం అధ్యక్షులు రామిరెడ్డి అభినందించారు. హర్షిత చదువంతా కనిగిరి లోనే జరిగింది. నాలుగు తరగతుల వరకు హనుమంతునిపాడు మండలం హాజీపురం, ఐదో తరగతి నుండి 8వ తరగతి వరకు హనీ స్కూల్, (కనిగిరి)9వ తరగతి కేటీఆర్ హైస్కూల్ (కనిగిరి)పదో తరగతి గోమతి హైస్కూల్, ఇంటర్మీడియట్ కృష్ణ చైతన్య కాలేజ్ , డిఈడి(టిటిసి )బిఈడి కలాం కాలేజ్, డిగ్రీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పూర్తి చేశారు. హర్షిత డిఈడి ఎంట్రెన్స్‌లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు, బీఈడీ ఎంట్రన్స్‌లో మూడో ర్యాంక్ సాధించింది.

## విద్యార్థులు మానవతామూర్తులు కావాలి



చీరాల, మేజర్‌న్యూస్: చదువుతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యార్థినీ, విద్యార్థులు మానవతా మూర్తులు కావాలని చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబ శివరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వై.ఏ. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో జరిగిన నోటుబుక్స్, తదితర సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో చైర్మన్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు ఏ.నాగవీరభద్రా చారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా 110మంది విద్యార్థినులకు నోటుబుక్స్, స్కెలు, పెన్ను,ప్యాడ్, ఇంగ్లీష్ గ్రామర్ తదితర సామాగ్రిఅతిథులు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మురళి, రిటైర్డ్ ప్రిన్సిపాల్ బి.బ్రహ్మారెడ్డి, కట్టా వినయ్ కుమార్, యల్లమందారెడ్డి, హరిహరప్రసాద్, డా.శివాంజనేయప్రసాద్, పోలుదాసు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అద్దె బకాయి చెల్లించకుండా బెదిరింపులు
## విలేకరుల సమావేశంలో బుర్ల వెంకటరావు



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆసుపత్రి పేరుతో అద్దె బకాయి చెల్లించకుండా యజమానినైన నన్ను దేవరాజు వేధింపులకు గురి చేస్తున్నాడని బుర్ల వెంకటరావు అన్నారు. కామాక్షి కేర్ భవనంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సురేష్ మహల్ సమీపంలోని తన స్వంత భవనాన్ని శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నిర్వహించేందుకు తాడివలస దేవరాజుకు లీజుకి ఇవ్వగా లీజు గడువు పూర్తయినప్పటికీ తాడివలస దేవరాజు అద్దె చెల్లించకుండా బిల్డింగ్ ఖాళీ చెయ్యకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. మొదట్లో అద్దె సక్రమంగా చెల్లించిన దేవరాజు, ఆపై నెలల తరబడి అద్దె ఇవ్వకపోగా, తాను దుబాయ్‌లో పెట్టుబడులు పెట్టానని అక్కడి నుంచి డబ్బులు వస్తే చెల్లిస్తానంటూ నమ్మబలుకుతున్నాడని ఆరోపించారు. సంవత్సర కాలంగా అద్దె రాకపోవడంతో బకాయి కోటి రూపాయలు దాటిందని, అగ్రిమెంట్ గడువు ముగిసిపోయిందని,తిరిగి గడువు పొడగించనని, వైద్యశాలకు మరొక చోట ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పినప్పటికీ దేవరాజు భవనం ఖాళీ చేయకపోగా, బెదిరింపులకు కూడా పాల్పడుతున్నాడని అన్నారు. తాను మాట్లాడిన వీడియోలు రికార్డు చేసి సోషల్ మీడియాలో చెడుగా ప్రచారం చేస్తానని,రాజకీయ నాయకులు కూడా తనకే భయపడతారని రౌడీ విధానంలో బెదిరించాడని తెలిపారు. ఇక ఆసుపత్రికి రోగులు రాకపోవడంతో పాటు, వైద్యులకు, సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో వారు పనిచేయడం మానేశారని అన్నారు. అగ్రిమెంట్ గడువు ముగియడంతో మున్సిపల్ అధికారులు ట్రేడ్ లైసెన్స్, ఇతర అనుమతులు కూడా ఇవ్వలేదని, అయినప్పటికీ దేవరాజు అనధికారికంగా ఆసుపత్రి కొనసాగించాడని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ భవనంలోకి దేవరాజు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గవిని వేణు, బుర్ల మురళి, బోయిన శీను, భాస్కరరావు, కొమ్మనబోయిన వీరయ్య, ఆవుల అశోక్ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజారోగ్యం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. .అనంతరం పాఠశాల వద్ద నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు విద్యార్థినులు, ఉపాధ్యాయులు ,ప్రజాప్రతినిధులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సంధర్భంగా ఆర్డీఒ మాట్లాడుతూ అన్ని విభాగాలు కలిసి సమన్వయంతో పనిచేస్తే వర్షాకాలంలో వచ్చే సవాళ్ళను అధిగమించవచ్చునని తెలియజేశారు. పరిశుభ్రతలో కనిగిరి పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శవంతం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూ, మలేరి యా వంటి వ్యాధులను నివారించవచ్చునని తెలిపారు. అనంతరం పట్టణంలోని సుదర్శన్ థియేటర్ వద్ద మేజర్ డ్రైన్ పూడిక తీయించి ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. చర్చి సెంటర్, సుదర్శన్ థియేటర్ వద్ద పబ్లిక్ టాయిలెట్లను శుభ్రపరిచి పరిశుభ్రత సౌకర్యాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,మున్సిపల్ సిబ్బంది ,ఎన్జీఓ లు ,ప్రజాప్రతినిధులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా టంగుటూరి 153వ జయంతి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాధపురం ప్రధానోపాధ్యాయులు కశ్శెట్టి జగన్ బాబు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులుగారు 1872 ఆగస్టు 23వ తేదీన మద్రాస్ ప్రెసిడెన్సీ ఇప్పటి ప్రకాశం జిల్లా ఒంగోలు దగ్గరలో వినోదరాయుని పాలెం గ్రామంలో సుబ్బమ్మ, గోపాలకృష్ణయ్య దంపతులకు జన్మించారని తెలియజేశారు. తెలుగు ప్రజలలో బారిష్టర్‌గా అయిన మొట్టమొదటి వ్యక్తి ప్రకాశం. ప్రకాశం చూపించిన ధైర్య సాహసాలకు ఆంధ్రకేసరి (ఆంధ్ర సింహం) అని బిరుదు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.



## నిరంతరం ఎరువుల సరఫరాకు ఉన్నతాధికారులకు సిఫార్సు

నగరం, మేజర్‌న్యూస్: మండలంలోని 16 రైతు సేవా కేంద్రాలకు యూరియా 540, డి.ఏ.పి. 540, కాంప్లెక్స్ ఎరువులు 270 మెట్రిక్ టన్నులు అవసరం ఉన్నందున నిరంతర సరఫరాకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేశామని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని పూడివాడ గ్రామంలో యూరియా కొరతపై రైతులకు రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. లక్ష్మి అవగాహన కల్పించారు. ప్రైవేటు డీలర్లు అధిక ధరలకు ఎరువులు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మట్టి గణపతులను పూజిద్దాం: బిజెపి నేత ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పర్వదినం సందర్భంగా పర్యావరణ హితం కోసం మట్టి గణపతులను పూజిద్దాం అని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రసాయనిక రంగులతో తయారు చేసిన విగ్రహాల వినియోగం పెరగడం పర్యావరణానికి పెద్ద ముప్పుగా మారిందన్నారు. ఈ విగ్రహాలను చెరువులు, నదులు, జలాశయాల్లో నిమజ్జనం చేయడం ద్వారా నీరు కలుషితమై, చేపలు, జలచరాలు, పక్షులు నశించే పరిస్థితులు ఏర్పడుతున్నాయని.. అంతేకాకుండా ఆ నీటిని ఉపయోగించే మనుషులకు కూడా శ్వాసకోశ, జీర్ణకోశ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి వినాయక గణపతులను ప్రతిష్ఠిస్తే, గణేశుని ఆశీస్సుల తో సమాజానికి శుభం కలుగుతుందని పేర్కొన్నారు. సాంప్రదాయాలను కాపాడుతూ, ప్రకృతిని రక్షించడం మనందరి బాధ్యత అని మట్టి గణపతుల వినియోగం ద్వారా గణేశుని ఆరాధన మరింత పవిత్రంగా ఉంటుంది అని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. వినాయకచవితి పండుగను భక్తిశ్రద్ధలతో, పర్యావరణహితంగా జరుపుకుని సమాజానికి ఆదర్శంగా నిలుద్దామని ఆయన పిలుపునిచ్చారు.



## కదిరి బాబురావు కళాశాలలో...

సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను శనివారం మండలంలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, సిబ్బంది ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయంలో హ్యాండ్ వాష్ డే



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హ్యాండ్ వాష్ అంటే సబ్బు, నీటితో చేతులను శుభ్రం చేసుకోవడం, తద్వారా బ్యాక్టీరియా, వైరస్‌లు వంటి హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి. ఇది శ్వాసకోశ, విరేచనాల వంటి అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి చాలా ముఖ్యమైన పద్ధతి. సబ్బు, నీరు అందుబాటులో లేనప్పుడు, కనీసం 60శాతం ఆల్కహాల్ ఉన్న హ్యాండ్, శానిటైజర్‌ను ఉపయోగించవచ్చు అని చేతులు ఎందుకు శుభ్రం చేసుకోవాలి అంటే కడుక్కోని చేతులతో కళ్ళు, ముక్కు, నోటిని తాకడం వల్ల క్రిములు శరీరంలోకి ప్రవేశించి ఇన్ఫెక్షన్లను కలిగిస్తాయి, సబ్బు, నీటితో చేతులు కడుక్కోవడం వల్ల చేతులకు అంటిన సూక్ష్మజీవులు తొలగిపోతాయి. ఇది ప్రజల నుండి ప్రజలకు లేదా ఉపరితలాల నుండి ప్రజలకు సూక్ష్మ జీవులు వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వర రెడ్డి, టైపిస్ట్ రమణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది రంగారెడ్డి, ఉదయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీల అభివృద్ధిని బలోపేతం చేయాలి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధిని బలోపేతం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కడప లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించిన మండల స్థాయి వర్క్ షాప్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అంటే గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధిని పురోగతిని పనితీరును అంచనా వేయడానికి ఉద్దేశించిన ఒక బహుళ రంగాల సూచిక అని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.రమణారెడ్డి డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధి కారి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెడ్డి దయాకర్‌రెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి భాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగాసన్న రెడ్డి దయాకర్ రెడ్డికి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మచ్చ లేని మనసున్న మా దయాకర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తూ గిద్దలూరు భారతీయ జనతా పార్టీ నాయకులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జెవి నారాయణ ప్రకాశం జిల్లా భవనాసి వెంకట రామాంజనేయులు భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాశం జిల్లా పాల్గొన్నారు.

## కారు ఢీకొని మండల వాసి మృతి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నంద్యాల పట్టణానికి సమీపంలో రహదారిపై కారుఢీకొని మండల కేంద్రమైన సిఎస్.పురంలోని వి.ఆర్.నగర్‌కు చెందిన బండారు దేవదాస్(సుమారు 45 సంవత్సరాలు)మృతి చెందిన సంఘటన జరిగినది. వివరాలకు సీఎస్ పురంలోని వి.ఆర్.నగర్ ప్రాంతానికి చెందిన బండారుదేవదాస్ కాంట్రాక్టు పనులకు సంబంధించి సిమెంట్, ఇసుక, కంకర లోడింగ్ యంత్రంతో కూలీపని చేయడానికి నంద్యాల వెళ్లారు. శనివారం ఉదయం నంద్యాల పట్టణానికి సమీపంలో జాతీయ రహదారి ప్రక్కన ఉదయంపూట నడుస్తుండగా వేగంగా వస్తున్న కారు ఢీ కొని అక్కడిక్కడే మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దేవదాస్ మృతివార్తతో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని కుటుంబసభ్యులు హుటాహుటిన నంద్యాల వెళ్లారు. పూర్తివివరాలు తెలియవలసి ఉంది.

# గ్రామ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలి



భట్టిప్రోలు మండల కమిటీ

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేర రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆదేశాలపై మండల గ్రామ కమిటీలను ఏర్పాటు చేయటం జరుగుతున్నదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా అన్నారు. శనివారం భట్టిప్రోలులో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మండల పార్టీ కన్వీనర్ వాకా ఆనంద శేషబాబు అధ్యక్షత వహించారు. సాయిబాబా మాట్లాడుతూ మండల కమిటీ పూర్తిస్థాయిలో ఏర్పాటు నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా గ్రామాల కమిటీలను వెంటనే పూర్తి చేసి జిల్లా కమిటీకి పంపాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్పర్సన్ పరచూరి రమేష్,రాయన్న ప్రసాదరావు, మోటూ రు పుణ్య శ్రీనివాసరావు,బి మల్లికార్జున రావు, జొన్నాదులు వెంకటేశ్వర్లు,కే సుందర రావు,జి లెనిన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

అధ్యక్షులుగా వాకా ఆనంద శేషబాబు, ఉపాధ్యక్షులుగా నూతక్కి దినకర్ బాబు,యడ్ల జయశీల రావులు,ప్రధాన కార్యదర్శిగా జి లెనిన్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా వరికూటి రామ మనోహర హరిప్రసాద్, వేములపల్లి సుధారాణి,పప్పల గంగాధర్,కార్యదర్శులుగా యలవర్తి జార్జి,ఎర్రంశెట్టి పార్థసారథి,షేక్ సయ్యద్ మహమ్మద్ ఖాద్రి లు ఎంపికయ్యారు. అదేవిధంగా మండల తెలుగు యువత అధ్యక్షులుగా పోతార్లంక రాజేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులుగా న న్నెపాముల జైపాల్,బి సీ సెల్ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు,ఐటిడీపీ అధ్యక్షులుగా గోవర్ధనగిరి నవీన్ లు ఎంపికయ్యారు.



## విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన 'కూకట్ల నేహశ్రీ'

అద్దంకి మేజర్‌న్యూస్: తిమ్మాయపాలెం హై స్కూల్ ప్లస్ విద్యార్థినికి దేశి యూత్ తరపున ఎన్‌ఆర్‌ఐ కూకట్ల శ్రీనివాసరావు కుమార్తె నేహ శ్రీ 20వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. తిమ్మాయపాలెం హై స్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ బైపిసి పూర్తి చేసిన విద్యార్థిని అన్నింగి స్రవంతి ప్రస్తుతం నర్సింగ్ రెండవ సంవత్సరం ఒంగోలులోని నర్సింగ్ కళాశాలలో చదువుతున్నది. ఈ విద్యార్థిని ఉన్నత చదువులకు అవసరమైన 20వేల రూపాయలను నేహ శ్రీ తరపున వారి తాతయ్య కూకట్ల సుబ్బారావు శనివారం అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ పెంట్యాల గంగాధర్ రావు విద్యార్థులు దాతల సహాయాన్ని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అద్దంకి మండల విద్యాశాఖ అధికారి కేవీ శ్రీనివాసరావు దాత కుకట్ల నేహశ్రీని, కూకట్ల ఫౌండేషన్ వారిని అభినందించారు. దేశి యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు నేహశ్రీ కి పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్లసుబ్బారావు, కూకట్ల శ్రీనివాస్, వినుకొండ సుధాకర్, ఈశ్వరయ్య, శ్రీనివాస్‌రావు, కళాశాల లెక్చరర్స్, మరియు సి ఆర్ పి రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

**మొదటి పేజీ తరువాయి** మంత్రి స్వామి మాట్లాడుతూ వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గత డిసెంబర్ నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 3వ శనివారం కృష్ణాష్టమి పండుగ రావడంతో 4వ శనివారం నిర్వహించుకోవడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రైన్స్ క్లీనింగ్ చేయడం, దోమల నివారణకు మందులు స్ప్రే చేయడం, నీటి నాణ్యతలను పరీక్షించడం, హ్యాండ్ వాష్‌పై అవగాహన కలిగించడం తదితర కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. గత మాసంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించే అంశంతో కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హామీలన్నీ అమలు చేస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి** జరుగుతోందని, తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు తీసుకుంటున్న అనర్హుల పింఛన్లు మాత్రమే తొలగించడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీలో కొండేపి నియోజకవర్గం ఒక బ్రాండ్ అని మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. రానున్న పంచాయితీ, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో గ్రామస్థాయి నుంచి టిడిపి కార్యకర్తలు పనిచేసి విజయకేతనం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలపై గత వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇవ్వడం వల్లే కేంద్రం హౌసింగ్ బిల్లులు ఇవ్వలేదని చెప్పారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు త్యాగాలు ఆచరణీయం

**మొదటి పేజీ తరువాయి** జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణలతో కలిసి మంత్రి స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు ముని మనుమడు సంతోష్ కుమార్‌ను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీఎం కళాశాల విశ్రాంత ప్రన్సిపాల్ పింగళి పాండురంగారావు రచించిన జాతీయ స్ధాయి ధీరుడు టంగుటూరి ప్రకాశం పుస్తకాన్ని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన ముద్ర వేసిన ధీరుడు టంగుటూరి అన్నారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు రాష్ట్రం కోసం, దేశం కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ నేటి యువత వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్.విజయకుమార్ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు నుంచి మనం నేర్చుకోవాల్సింది త్యాగ గుణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, డిటిసి సుశీల, డిసిఓ పద్మశ్రీ, డిఆర్డిఎ పిడి నారాయణ, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మధుసూదన్‌రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ఆరు మండలాలకు అధ్యక్షుల ఎన్నిక

కొండపి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆరు మండలాల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపిలోని కామేపల్లి రోడ్డులో సీతారామ కళ్యాణ మండపంలో నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పులివెందుల ఎమ్మెల్సీ, జోనల్ ఇన్చార్జి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటిలో కొండపి మండల పార్టీ అధ్యక్షులుగా కొర్రపాటి వీరబోగు వసంతరాయుడు, పొన్నలూరు మండల పార్టీ అధ్యక్షులుగా అనుమోలు సాంబశివరావు, సింగరాయకొండ మండల పార్టీ అధ్యక్షులుగా మించల బ్రహ్మయ్య, మర్రిపూడి మండల పార్టీ అధ్యక్షులుగా గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి,

  

పోకూరి రవీంద్రబాబు, గోపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మించల బ్రహ్మయ్య

  

అనుమోలు సాంబశివరావు, కొర్రపాటి వీరభోగవసంతరాయుడు, చదలవాడ చంద్రశేఖర్

టంగుటూరు మండల అధ్యక్షులుగా మాజీ ఎంపిపి చదలవాడ చంద్రశేఖర్, జరుగుమల్లి మండల అధ్యక్షులుగా పోకూరి రవీంద్రబాబును ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికైన పార్టీ అధ్యక్షులందరూ అన్ని గ్రామాలలో పార్టీ నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ఎన్నిక మండల పార్టీ అధ్యక్షులు మంత్రి, దామచర్ల సత్య, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అటకాల స్వాములు, ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎంఏజివై రూ.80 లక్షల నిధులు మంజూరు: ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, మేజర్‌న్యూస్: గ్రామాలను ప్రగతి బాటలో నిలపడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (PMAGY)లో భాగంగా పర్చూరు నియోజకవర్గం. లోని గ్రామాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన కింద 19 పనులకు మొత్తం రూ.80 లక్షలు మంజూరు చేస్తూ కలెక్టర్ వెంకటమురళి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల ప్రగతి, సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల బలోపేతం లక్ష్యంగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఇంకొల్లు మండలంలో, భీమవరం గ్రామానికి 04 వర్క్ లకు, రూ.20 లక్షలు, యద్దనపూడి మండలంలో, యనమదల గ్రామానికి 06 వర్క్ లకు, రూ.20 లక్షలు, చిన్నగంజాం మండలంలో, సంతరావూరు గ్రామానికి 04 వర్క్ లకు, రూ.20 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. ఈ నిధులతో సురక్షిత మంచినీరు, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం,పర్చూరు మండలంలో, దేవరపల్లి గ్రామానికి 5 వర్క్ లకు, రూ.20 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్టు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.



## కస్తూర్బా విద్యాలయాల్లో విద్యా విప్లవం

### కార్యదర్శి దేవానందరెడ్డి ఆకస్మిక తనిఖీ

### పిల్లలతో కలిసి అల్పాహారం, భోజనం

### వసతులు, పరిశుభ్రత, ల్యాబ్‌లపై నిశిత సమీక్ష

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు, పొదిలి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో శనివారం కేజీబీవీ కార్యదర్శి డి.దేవానందరెడ్డి ఆకస్మిక పర్యటన నిర్వహించారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పర్యటన సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన విద్య, వసతి, పరిపాలన రంగాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. కురిచేడు విద్యార్థినులతో అల్పాహారం, ముండ్లమూరులో మధ్యాహ్న భోజనం చేస్తూ ఆహారం నాణ్యత, పరిమాణం స్వయంగా పరిశీలించారు. పిల్లలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించారు. తరగతి గదుల్లోనే డిక్టేషన్ పరీక్ష నిర్వహించి విద్యార్థుల భాషా నైపుణ్యాన్ని అంచనా వేశారు. పదో తరగతి సహా ఉన్నత తరగతుల ఫలితాలు మెరుగుపడేలా ప్రత్యేక



చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వసతి గృహాలు, వంటశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలను తనిఖీ చేసి పరిశుభ్రత లోపాలపై వెంటనే సవరణలు చేయాలన్నారు. విజ్ఞానశాలలో పరికరాల వినియోగం పెంచి ప్రాక్టికల్ బోధన బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సమావేశమై విద్యా ప్రమాణాల పెంపుపై దిశానిర్దేశం చేశారు.







## త్యాగధనులు ప్రకాశం పంతులు: జెసి గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: పౌరుషం, త్యాగం, ప్రతిభకు ప్రతీకగా నిలిచిన టంగుటూరి ప్రకాశం పంతులు గారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ఆంధ్ర కేసరి 154వ జయంతిని పురస్కరించుకుని శనివారం దేవరంపాడులోని స్థూపం వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రకాశం పంతులు, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానికులను ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దమ్ముంటే కాల్చాలంటూ బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురు నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధునిగా, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఈ స్మారకం వద్ద రెండు ఎకరాల విస్తీర్ణంలో డ్వామా ఆధ్వర్యంలో పల్లెవనం ఏర్పాటు చేయిస్తామని ప్రకటించారు. స్థూపం చుట్టూ పెండింగ్‌లో ఉన్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని కూడా త్వరలో పూర్తి చేయిస్తామని తెలిపారు. మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రమాదం: డాక్టర్ పి.ప్రసూనరాణి

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను, ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగా వాడటం వలన వాతావరణ సమతుల్యం దెబ్బతింటుందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్యం మరియు పర్యావరణంపై కలిగే ప్రభావాలపై అవగాహన ర్యాలీని వ్యవసాయ కళాశాలలో ప్రారంభిస్తూ ఆమె గాలి నీరు మరియు మట్టి ప్లాస్టిక్ వ్యర్థాల వలన కలుషితం అవుతున్నాయని తద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల ద్వారా విషవాయువులు వెలువడి వాతావరణ కాలుష్యం రోజురోజుకీ పెరిగిపోతుం



దని, ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి లోపల నిలిచిపోవడం వల్ల నేల కాలుష్యం కూడా పెరిగిపోతుందని దీనివల్ల పర్యావరణానికి హాని కలగటమే కాక ప్రజారోగ్యం దెబ్బతింటుందన్నారు. పర్యావరణానికి పెను సవాలుగా మారిన ఈ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించుకునేందుకు అవగాహన కల్పించేందుకై వ్యవసాయ కళాశాల విద్యార్థులచే పట్టణ వీధులలో ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులను జనప నార సంచులను వాడవలసిందిగా ఆమె కోరారు. కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం నిర్వహణలో నిర్వహించిన ఈ ర్యాలీలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం. రమాదేవి, డాక్టర్ సి. సంధ్యారాణి, డాక్టర్ బి. రవీంద్రారెడ్డి, డాక్టర్ అబ్దుల్ సలీం, డాక్టర్ జి. వినయ్ కుమార్ మరియు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రకాశం పంతులుకు ఘన నివాళి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పూర్వ ఆంధ్ర ప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధులు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతిని పరిష్కరించుకొని సంతనూతలపాడులోని శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రంథపాలకులు కె.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంతనూతలపాడు మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఏ.కరుణాకర్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు గ్రామస్తులు ఆర్యవైశ్య నాయకులు వేమా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొంటు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇంచార్జి ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ వద్ద కర్లపాలెం పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతిజ్ఞ ,ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏ ఈ రమేష్,పంచాయతీ కార్యదర్శి సునీత ,ఆశా,ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆరు ఎకరాల గడ్డివాము దగ్ధం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చందోలు గ్రామపంచాయతీ శివారు నదిముల్లాయపాలెం శనివారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల సమయంలో ఎస్.కె మస్తాన్ వలి గడ్డి వామి ప్రమాదవసత్తు తగలబడింది దీని విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని చందులు ఎస్సై వెంకట శివ కుమార్ యాదవ్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వీరి వెంట ట్రైనింగ్ ఎస్సై ఏఎస్ఐ ఫైర్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన: సిఐ రాంబాబు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: విద్యార్థులు విద్యతోపాటు సమాజాభివృద్ధి పట్ల కూడా దృష్టి సారించాలని, తమ శక్తియుక్తులను మేధా సంపత్తిని మాదకద్రవ్య నియంత్రణకు కూడా ఉపయోగించాలని తద్వారా ఆధునిక సమాజ నిర్మాతలుగా వాళ్ళు రాణించాలని బాపట్ల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంబాబు అన్నారు. వ్యవసాయ కళాశాలలో ఈగల్ టీమ్ మరియు ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో జరిగిన మాదకద్రవ్యాల వినియోగం మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించబడిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సరదాగా ప్రారంభమైన మత్తు మందుల అలవాటు వ్యసనంగా మారటానికి ఎంతో కాలం పట్టదని అందువల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి, గుడుంబా వంటి డ్రగ్స్ కు ఒక్కసారి అలవాటు పడితే ఆ విష వలయం నుంచి బయ



టపడటం చాలా కష్టమని తెలిపారు. అంతేకాకుండా ఈ డ్రగ్స్ సేవించిన వారికి కఠిన శిక్షలు కూడా విధించబడతాయని తద్వారా వారి భవిష్యత్తును వారే నాశనం చేసు కున్న వారవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బాపట్ల ఈగల్ టీం సభ్యులు దుర్గాప్ర సాద్, సతీష్, వ్యవసాయ కళాశాల ఎన్.ఎస్. ఎస్.ప్రోగ్రాం అధికారులు డా.ఎం.రమాదేవి, డా.సి.సంధ్యారాణి, డా. బి. రవీంద్రారెడ్డి, డా. అబ్దుల్ సలాం, డా.జి.వినయ్ కుమార్, డా. విజయకుమార్, ఎన్.సి.సి.క్యాడెట్లు, ఎన్.ఎస్. ఎస్.వాలంటీర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చేతులను నిత్యం శుభ్రపరచుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: చేతులను నిత్యం శుభ్రపరుచుకోవడం వల్ల కొంతవరకు అనారోగ్యాల భారీ నుండి బయటపడవచ్చు అని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఎన్ రామలక్ష్మి సూచించారు.శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక అంకమ్మ చెట్టు వద్ద ప్రజలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని ప్రజలు దానికి అనుగుణంగా తమ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ అధికారులు సూచించిన ప్రదేశంలో వేయడం



వల్ల దోమల ఉత్పత్తి తగ్గి ఎలాంటి అనారోగ్యాలు రావు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రామ చంద్రరావు, మున్సిపల్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## డిపోలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,కనిగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం "స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ప్రత్యేక కార్యక్రమాన్ని కనిగిరి డిపోలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రాంగణం, బస్సులు, పరిసరాలను శుభ్రపరచడంతో పాటు, ప్రయాణికులకు, ఉద్యోగులకు శుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ స్వచ్ఛతే సేవ, పర్యావరణమే భవిష్యత్తు అన్న నినాదంతో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని స్వర్ణాంధ్ర సాధనలో శుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని అన్నారు. ప్రతి ప్రయాణికుడు ఆర్‌టిసి బస్సులను శుభ్రంగా వాడితే, మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించగలమని డిపిటిఓ సత్యనా రాయణ పేర్కొన్నారు. స్థానిక శాసన సభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి డిపో అభివృద్ధి కి సహకరిస్తామని చెప్పడం




జరిగిందని మన బాధ్యత తో డిపో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఉద్యోగులకు సూచనలు చేశారు. స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో శుభ్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం జరుగుతుందని కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం, అసిస్టెంట్ మేనేజర్ ప్రసాద్, ఎస్‌టిఐ ఫణి కుమార్, శానిటేరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ రమేష్ బాబు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## అముదాలపల్లి గ్రామంలో పొలంబడి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: క్షేత్రస్థాయిలో రైతులు సొంతంగా నిర్ణయం తీసుకుని విచక్షణ రహితంగా పురుగుమందులు వాడకుండా వ్యవసాయాన్ని ఈ విధంగా లాభసాటిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు సూచించారు. శనివారం మండలంలోని ఆముదాలపల్లిలో పొలంబడి గ్రామసభ నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మానవులపై పురుగుమందుల దుష్పరిమాణాలు గురించి అవగాహన కలిగించారు. పురుగు మందుల వలన భూమి, నీరు, కాలుష్యం అవుతుందని వీటి నుండి బయట పడటానికి సమగ్ర సస్యక్షణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాగలక్ష్మి, సర్పంచ్ నర్రా కృష్ణ, వి ఏ ఏ నాగమణి, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు అద్దంకి పట్టణంలోని మంగళా రోడ్డు నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్వాతంత్ర సమరయోధులు గుళ్లాపల్లి ఆదినారాయణ కుమారులు విశ్రాంత న్యాయమూర్తి గుళ్లాపల్లి వెంకట కృష్ణయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిత ప్రజ్ఞత, పరిపాలనా దక్షత, ధైర్య సాహసాలు త్యాగనిరతి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం మిత్రమండలి అధ్యక్షులు ఇలపావులూరి శేషతల్పసాయి, గాడేపల్లి దివాకర్ దత్, పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి ,డాక్టర్ ఉబ్బా దేవపాలన, మలాది శ్రీనివాసరావు, చప్పిడి వీరయ్య, మన్నం త్రిమూర్తులు, పుట్టంరాజు తులసీదాస్, మస్తాన్ మాస్టారు, యర్రమోతు రమేష్ బాబు, నారాయణం బాలసుబ్రమణ్యం,సంకా సుబ్రహ్మణ్యం (బాబు) షేక్ మహమ్మద్ రఫీ, రావూరి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నిజాంపట్నంలో టంగుటూరి జయంతి వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తెల్లవాడి తుపాకీ కి ఎదురొడ్డి నిలిచిన జాతీయ ఉద్యమ నేత తన సర్వస్వాన్ని తెలుగు ప్రజల కోసం ధారబోసిన మహోన్నత నేత టంగుటూరి ప్రకాశం పంతులు అని డిప్యూటీ మరియు ఇంచార్జ్ ఎంపీడీవో ఎన్. కుమార్ స్వామి కొనిఆడారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి స్వతంత్ర సమరయోధుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి పురస్కరించుకుని శనివారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ఎన్. కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాత ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. ఆయన జయంతిని అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.



## చెన్నైలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగు చిత్రపరిశ్రమలో మకుటంలేని మహారాజు,మెగాస్టార్, పద్మవిభూషణ్ కొణిదెల చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి మండలానికి చెంది చెన్నైలో ఉంటున్న పలువురు అభిమానులు చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సినీరంగంలో స్వయంకృషితో ప్రేక్షకులను ఆనందపరిచే విధంగా అన్నిరకాల పాత్రలలో నటించి తెలుగు సినీరంగంలో మకుటంలేని మహారాజుగా మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవి నిలిచారని అదేవిధంగా రాజకీయరంగంలో రాణించి ప్రజాసేవలో తనదైనశైలిలో ప్రజల అభిమానాన్ని పొందిన చిరంజీవి సమాజసేవలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుచేసి ఎంతోమందికి రక్తాన్ని ఉచితంగా అందించి ప్రాణదాతగా నిలిచి దేశంలో ఆదర్శంగా నిలిచారని ప్రజాసేవ,సమాజసేవ లక్ష్యంగా అభిమానులకు అండగా అందరివాడుగా విశ్వంభర చిరంజీవి భగవంతునిదయ,ప్రజల ఆశీస్సులు పుష్కలంగా ఉండి సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రశాంత జీవితం గడపాలని కోరుకుంటూ మెగాస్టార్ కుటుంబ అభిమానులు చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో మెగాకుటుంబ అభిమానులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## అందుబాటులో బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు: జెటివో వెంకటేశ్వరరావు




రేపల్లె, మేజర్‌న్యూస్: బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ వారి ఉత్తర్వుల మేరకు ఫోన్ వినియోగదారులకు బిఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు బిఎస్ఎన్ఎల్ జే. టి. ఓ. వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం రేపల్లె పట్టణంలోని రింగ్‌రోడ్డు సెంటర్లో బిఎస్ఎన్ఎల్ మెగా మేళా నిర్వహించారు. ఈ మెగా మేళాలో నూతనముగా వచ్చిన ట్రిపుల్ ప్లే ఆఫర్ గురించి వివరించారు. నెలకు కేవలం రూ.400 చెల్లించడం ద్వారా సెట్ అప్ బాక్స్ లేకుండా స్మార్ట్ ప్లే అప్లికేషన్ ద్వారా 400 లైవ్ టీవీ చానెల్స్, 9 ఓటిటీ, 20 ఎంబిపిఎస్ స్పీడ్ తో ఇంటర్ నెట్ , అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ కూడా ఉపయోగించు కోవచ్చు అని వివరించారు. బిఎస్ఎన్ఎల్ ఎఫ్ టి టి హెచ్ వినియోగదారులు కూడా రూ.140 చెల్లించి కేబుల్ టీవీ ప్రసారాలను పొందవచ్చున్నారు. ఫ్రీడమ్ ఆఫర్ క్రింద కేవలం రూ. 1 ఆన్ లిమిటెడ్ కాల్స్, రోజు 2 జిబి డేటా తో సిమ్ కార్డ్ కూడా పొందవచ్చునన్నారు. నూతనంగా కనెక్షన్లు కావలసిన వారికి తెలియపరిచేదుకు అవగాహన కార్యక్రమం మెగా మేళ నిర్వహించినట్లు ఆయన తెలి పారు. కార్యక్రమంలో స్థానిక బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పరిశుభ్రతకు ప్రజలు భాగస్వాములు కావాలి: సిడిపిఓ

అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రతకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిని లక్ష్మి దేవి అన్నారు. శనివారం అమృతలూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీదేవి పాల్గొని తల్లులకు కొన్ని సూచనలు అందించారు. సూపర్వైజర్ నాంచారమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో లక్ష్మీదేవి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు.దానిలో భాగంగానే ప్రతి అంగన్వాడీ కేంద్ర పరిసరాలను కార్యకర్తలు పరిశుభ్రంగా ఉంచాలని తల్లులకు గర్భవతులకు సూచించారు.మాన్సూన్ హై జీన్ పేరుతో మలేరియా,డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులకు కారణమైన దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి తల్లుల కు వివరించారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలో మురుగు కాలువలు ఉంటే బ్లీచింగ్ పౌడర్ వేయించాలన్నారు. కేంద్రంలోని వంట ప్రాంతాలను నీటుగా కడిగి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సూపర్వైజర్లు నాంచారమ్మ, ఫజరున్నిసా, రజని,విజయలక్ష్మి, ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలు, గర్భవతులు,తల్లులు పాల్గొన్నారు.

# టంగుటూరు టిడిపి అధ్యక్షులుగా చదలవాడ చంద్రశేఖర్



టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ నియమితులయ్యారు. కొండేపిలో శనివారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కొండేపి నియోజకవర్గ టిడిపి మండల శాఖ అధ్యక్షులను ప్రకటించారు. టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులుగా నియమితులైన చదలవాడ చంద్రశేఖర్ ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య ఆశీస్సులతో రాజకీయాలలో ప్రవేశించారు. తొలి ప్రయత్నం లోనే ఎంపీటీసీగా గెలిచి టంగుటూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులుగా పనిచేసి మండల ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. అప్పటినుండి వెనుకకు తిరగకుండా పార్టీ అభివృద్ధి కొరకు తనవంతుగా ఎనలేని కృషి చేసి జిల్లా, రాష్ట్ర నాయకులలో గుర్తింపు పొందారు. మండల ప్రజల సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తూ నేటితరం ప్రజా నాయకుడిగా ప్రజలకు చేరువయ్యారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖర సేవలను గుర్తించిన జిల్లా, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ను మండల టిడిపి అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ తనకు పదవి రావటానికి కారుకులైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామికి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యకు, మండల టిడిపి పెద్దలు బెల్లం జయంతి బాబుకు, కామని విజయ్ కుమార్‌కు, బెజవాడ వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభివృద్ధి కొరకు తన సాయి శక్తుల కృషి చేసి వచ్చే ఎన్నికలలో కూడాను టిడిపి అధికారం చేపట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడమే తన ధ్యేయమని అలాగే మంత్రి లోకేష్ సారధ్యంలో పనిచేస్తానని టిడిపి మండల అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ తెలిపారు.

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నంలో శనివారం గుం టూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు స్థానిక తహసిల్దార్ ఎం. శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి సిహెచ్ విజయరాజు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ నిజాంపట్నంలో విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ మండల స్థాయి త్రీ మన్ కమిటీలు సంయుక్త దాడులు నిర్వహించామన్నారు. వ్యవ సాయ అధికారి చుక్క విజయరాజు మాట్లాడుతూ మండలంలో యూరియా కొరత లేదని రైతులు అవసరం మేరకే ఎరువులు తీసుకువెళ్లాలన్నారు. వ్యాపా రులు కృత్రిమ కొరత సృష్టించరాదని అక్రమ నిల్వలు ఉంచరాదన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ ఎం .లక్ష్మీ మాధవి మాట్లాడుతూ గ్రౌండ్ బ్యాలెన్స్ ఈ పాస్ మిషన్ కి స్టాక్ నిల్వలో వ్యత్యాసాలు ఉంటే స్టాక్ సీజ్ చేస్తామని తెలిపారు. ముందుగా నిజాంపట్నం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల గోడౌన్ పై దాడులను నిర్వహించారు. గూడౌన్ లో 6 వందల ఎరువుల కట్టలు ఉండగా స్టాకు విస్తరణ బట్టి అక్కడకు వచ్చిన 50 మంది రైతులకు వారు దగ్గరుండి ఎరువులు పంపిణీ చేశారు. మరియు నిజాంపట్నంలోని శ్రీ వాసవి ఫర్టిలైజర్స్ లో దాడులు నిర్వహించి స్టాకును, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ రాకతో సమాచారం అందుకున్న మిగిలిన ఎరువుల దుకాణాలు మూసివేసి యజమానులు అందుబా టులో లేకపోవడంతో అధికారులు పలు అను మానాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసై టీ అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, ఇం చార్జి ఆర్ఐ సామ్యూల్ జాన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామాల పరిశుభ్రతకు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం లోని కొత్తనం దాయ పాలెం గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో సర్పంచ్ ఆట్ల వెంకటేశ్వరమ్మ అయ్యప్ప రెడ్డి తో కలిసి పాల్గొని పరిసరాల పరిశుభ్రత గురించి ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా, ఈ నెలలో మాన్సూన్ హైజీన్ పేరుతో మలేరియా, డెంగ్యూ లాంటి ప్రమాదకర వ్యాధులకు కారణమైన దోమల నివారణ కు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి గ్రామస్తులకు వివరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో గుంటలు ఏర్పడటం వలన నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో సచివాలయ ఆరోగ్య, ఆశా వర్కర్ల ద్వారా దోమల నియంత్రణకు మందులు పిచికారి చేయించారు. ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములై గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి రెడ్డి, సచివాయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ఆందోళన అవసరం లేదు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి ఏడాది సీజనల్ వచ్చే వ్యాధుల పట్ల భయపడాల్సిన పని లేదని పేరలి ఆయుష్ వైద్యశాల డాక్టర్ సిద్దార్థ అన్నారు.కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాన్సూన్,హైజన్ గురించి తెలియచేస్తూ వర్షా కాలంలో వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆయుర్వేదం ప్రకారం ఋతువులలో తీసుకోవలసిన ఆహారం తీసుకోవాలని డాక్టర్ సిద్ధార్థ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయు ష్మన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది,గ్రామ సచివా లయం సిబ్బంది ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధ్యానంతో ఆరోగ్యం, ఆనందం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి రోజు పిరమిడ్ ధ్యానం చేయడం వల్ల ఆనందం,ఆరోగ్యంతో పాటు ఆందోళన ,నిద్రలేమి తగ్గి ఏకాగ్రత పెంపొందుతుందని భీమవరం ధ్యాన మాస్టర్ జి.శ్రీనివాస్ అన్నారు.కర్లపాలెం గణపవరం రోడ్డులోని శ్రీ గురువాణి పిరమిడ్ ధ్యాన కేంద్రంలో అమావాస్య ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహాభారతంలో కర్మలు చేయాలి అయితే వాటిని భగవంతునికి అర్పించాలన్నారు.శరీరంకే చావు ఉంది కాని ఆత్మకు చావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో గురువాణి ధ్యానకేంద్రం నిర్వాహకులు కూనం చంద్రశేఖర్, లీలాకుమారి దంపతులు మరియు ఆలపాటి రమణారావు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ

పిట్టలవానిపాలెం, మేజర్ న్యూస్: మండల పరిధిలోని గోకరాజు నల్లిబోయిన వారి పాలెం లో శనివారం ఉన్నత ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఎస్ వి శివ బాబు తనిఖీ చేశారు. రికార్డు లను పరిశీలించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో స్కూల్లో చేరేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల న్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే లాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## టంగుటూరి జయంతి వేడుకలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగొల్లపాలెంలో ఘనంగా ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సుభాషిణి మాట్లాడుతూ మేధావి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు యం. దత్ , బాపూజీ ఆదంబీ.పి.డి.వెంకటేష్ పాల్గొన్నారు

# సర్పంచ్ మృతి టిడిపికి తీరనిలోటు: గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లమూరు గ్రామ సర్పంచ్ పోగు ఆదిలక్ష్మి పాముకాటుకు గురయ్యారు. తమ స్వగ్రామం వేంపాడులో మొక్కజొన్న చేలో బలం వేస్తుండగా పాము కాటు గురైంది. ఆమెను అద్దంకి హాస్పిటల్ తరలిస్తుండగా ఆమె మృతి చెందింది. మృతురాలకు ఒక కుమారుడు కుమార్తె కలరు. ఆమె మరణ వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం వెంటనే ఆ గ్రామం వెళ్లి ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదిలక్ష్మికి శ్రద్ధాంజలి ఘటించారు. వ్యవసాయ కార్మికురాలైన ఆదిలక్ష్మి మొక్కజొన్న కు ఎరువులు వేస్తుండగా పాముకాటుకు



గురి కావడం చాలా బాధాకరం. తెలుగుదేశం సానుభూతిపరాలైన ఆదిలక్ష్మి మరణం పార్టీకి తీరని లోటు ఆదిలక్ష్మికి సభ్యత్వం ఉన్నట్లయితే పార్టీ నుండి భీమా కూడా లభిస్తుందని వ్యక్తిగతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని పార్టీ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని డాక్టర్ లక్ష్మి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. డాక్టర్ లక్ష్మీ తో పాటు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీను, మాజీ సర్పంచ్ మే దరమెట్ల వెంకట్రావు, న్యాయవాది వీరపనేని రంగ మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.

## నేతల విగ్రహాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడే చర్యలు



దర్శి, మేజర్‌న్యూస్: కైకలూరులో వంగవీటి మోహన్‌రంగా విగ్రహం పట్ల గుర్తుతెలియని దుండగులు దుశ్చర్యకు పాల్పడటాన్ని తీవ్రంగా దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి ఖండిం చారు. ఏలూరు జిల్లా, కైకలూ రు నియోజకవర్గం, కలిదిండిలో మోహన్ రంగా విగ్రహాన్ని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. నేతల విగ్రహాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడేవారికి గట్టి గుణపాఠం చెప్పేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని గొట్టిపాటి లక్ష్మీ కోరారు.



## చివరి పొగాకు ఆకు వరకు కొనాల్సిందే

కర్లపాలెం, మేజర్ న్యూస్.పొగాకు చివర ఆకు వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు.కర్లపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న ఎఫ్ సి ఐ గుడౌన్ పొగాకు కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు, రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ పొగాకు కేంద్రాలలో అతి తక్కువ ధరకు పొగాకును కొనుగోలు చేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. పొగాకు నాణ్యత లోపం చెప్పి పొగాకు కొనకుండా అధికారులు మభ్యపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జాలాది విజయరావు తదితరులు పాల్గొన్నారు

## కాలభైరవ దేవస్థానం ఆలయంలో పూజలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామ హైవే సమీపంలో ఉన్న కాలభైరవ దేవస్థానం ఆలయంలో బహుళ అమావాస్య సందర్భంగా శనివారం పూజా కార్యక్రమాలు హోమాలు అర్చకులు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ ప్రజల కోసం మండలంలోని పలు గ్రామాలతో పాటు పక్క మండలాల నుంచి భక్తులు కాలభైరవ దేవస్థానం ఆలయంలో చేరుకొని అమావాస్య పూజ కార్యక్రమాలు చేపట్టారు. వచ్చిన భక్తులందరికి అన్నదానం కార్యక్రమం కూడా చేపట్టినట్టు అర్చకులు తెలిపారు. ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో చేరుకోవటంతో అమావాస్య సందర్భంగా భక్తులు చేరుకోవడంతో కనుల పండగ మాదిరిగా ఈ పూజ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.

## సంపూర్ణ మద్దతు ప్రకటించిన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో మూడు పంటలు పండే రైతుల భూమిని అప్పగించడానికి ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువ జన జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ తీవ్రంగా వ్యతిరేకించి, రైతులకు సంపూర్ణ మద్దతు నాడిక్కడ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి వారి సొంత ఊర్లో ఇవ్వగలరా, ఇండో సోల్ కంపెనీకి ప్రకాశం జిల్లా దొనకొండలో 36వేల ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని గతంలో జస్టిస్ శ్రీకృ ష్ణ కమిటీ దొనకొండ ప్రాంతం ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్వార్థ ప్రయోజనాల కోసం 8345 ఎకరాల భూమి సోలార్ ప్రాజెక్టుకి ఇవ్వటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టును దొనకొండలో ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న కరేడు రైతుల ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జగదీష్ కోరారు. ఈ కార్యక్రమంలో దళిత జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు రబ్బవరపు ప్రేమ్ కుమార్, ఉపాధ్యక్షుడు జాన్సన్ కందు కూరు డివిజన్ కన్వీనర్ రాజా ఈస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి



సూర్య ప్రతినిధి బాపట్ల: స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ%శీ%లో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన అన్నారు. కలెక్టరేట్ ప్రాంగణం 57 ఎకరాల మేర భూమి ఉందని ఈ ప్రాంతాన్ని అంతా కూడా శుభ్రం చేయ దానికి చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టిన సంస్థలకు అవార్డులు ప్రదానోత్సవం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రధానంచేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వెంకటమురళి, శాసనసభ్యులు నరేంద్ర వర్మ మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, ఎక్సైజ్ శాఖఇ. ఎస్ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వర్రావు, జిల్లా ప్రణాళిక అధికారి షాలోమ్ రాజు, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫ్లోరోసిస్ వ్యాధిగ్రస్తులకు వీల్ చైర్లు, వాకర్లు పంపిణీ



పొదిలి, మేజర్‌న్యూస్: జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ అధికారి వి. అనిల్ కుమార్ శనివారం సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శరత్ చంద్ర ఆధ్వర్యంలో పట్టణ ంలో ఫ్లోరోసిస్ వల్ల బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల కు వీల్ చైర్లు, కం ఔట్స్, హ్యాండ్ స్టిక్స్ , వాకర్లు అంద జేశారు. ఫ్లోరోసిస్ బాధితులు ఎవరైనా అధికారులకు తెలియజేసి నట్లయితే పరికరాలు అందించడం జరుగు తుంది అన్నారు. అనం తరం పట్టణంలోని స్కూళ్లను కస్తూరిబా స్కూల్ , బాప్టిస్ట్ పాలెం ఎంపీపీ ఎస్ ,మదాలవారిపాలెం ఎంపీపీ స్కూల్‌ను సందర్శించి ఫ్లోరోసిస్ వల్ల కలిగే నష్టా ల గురించి విద్యార్థులకు అవగాహన కలిగిం చారు. కార్యక్రమం లో ఫ్లోరోసిస్ ఎల్ టీ అంజి రెడ్డి, హెచ్ వి మెరీనా, ఏఎన్ఎంలు విజయ, మాధవి, ఆది లక్ష్మి, సారా , మెర్సీ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి: ఫరూక్

చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని రైతులకు ఎరువులను సకాలంలో అందించాల్సిన బాధ్యత దుకాణదారులు పై ఉంది అని మండల వ్యవసాయ శాఖ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. శనివారం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృందం మండలంలోని ఎరువులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. యూరియా స్టాక్ వివరాలు భౌతికంగా ఐ ఎఫ్ ఎం విధానంలో సరిపోల్చి చూసి ఎరువులను సరైన ధరలో అమ్ముతున్నారో లేదో బిల్లులు పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని రైతు సేవా కేంద్రాలు మరియు సహకార సంఘాలు జి డి సి ఎం ల ద్వారా రైతులకు సరిపడా ఎరువులు తెప్పించడం జరుగుతుందన్నారు. రానున్న రెండు రోజుల్లో డీఏపీ 150 టన్నులు యూరియా 250 టన్నులు మార్క్ ఫుడ్ వారిద్వారా రెండు రోజుల్లో అందజేస్తామన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రస్తుతం ఎంత మేరా ఎరువు అవసరమో అంతవరకు మాత్రమే తీసుకోవాలన్నారు. అదనంగా కొనుగోలు చేసి నిలవంచరాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి షేక్ సైదులు డిప్యూటీ తాసిల్దారు లక్ష్మీ మాధవి ఏఈఓ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను అమ్మాలి

రేపల్లె మేజర్ న్యూస్: ఎరువులను ఎమ్మార్పీ రేటుకు మాత్రమే విక్రయించాలని అధిక రేటుకు విక్రయించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు హెచ్చరించారు శనివారం రేపల్లె పట్టణంలోని ఎరువుల దుకాణాల లో వ్యవసాయ శాఖ రెవెన్యూ, పోలీస్ వారు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు ఈ తనికిలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మండల తాసిల్దార్ రేపల్లె టౌన్ ఎస్ఐ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఎరువులు షాపులు వారు యూరియా డి ఏ పి తదితరు ఎరువులను ఎమ్మార్పీ రేటుకు మాత్రమే విక్రయించాలని అధిక రేటుకు విక్రయించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. స్టాకును డిస్ప్లే చేస్తూ ఎఫ్ సి ఓ 1985 కు అనుగుణంగా పాటించాలని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించిన వారిపైన క్రిమినల్ చర్యలు కూడా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ ఐ పి రాంబాబు, వ్యవసాయ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## గడ్డి యంత్రంపై రైతులకు శిక్షణ

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రపురం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గడ్డి కత్తిరించు యంత్రం రైతులకు శనివారం శిక్షణను ఇచ్చారు. గడ్డిని చిన్న చిన్న ముక్కలుగా చేసి పాడి గేదెలకు వేస్తే పశుగ్రాసో వృధా కాకుండా అరికట్టవచ్చునని దీనివలన రైతులకు 15 నుండి 20శాతం వరకు పాల దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు. పశువుల్లో అధిక పాల ఉత్పత్తి పెంచడంపై ప్రదర్శన క్షేత్రాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, రాజంపల్లి పశువైద్యాధికారి డి.దేవా రెడ్డి నాయక్, ఆత్మ బీటీఎం వై.నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి హరిత, సిబ్బంది పశు పోషకులు పాల్గొన్నారు.



## పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన, శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలం లోని మంచికల పాడు గ్రామంలో ఆత్మ ఒంగోలు వారి సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారి డి.వి .భాస్కర్ ఆధ్వర్యంలో రైతులకు పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగుపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ పొగాకు పంట కు బదులుగా జొన్న, మొక్కజొన్న ,అపరాలు మరియు చిరుధాన్యాలు సాగు చేసుకోవాల్సిందిగా సూచించారు, తర్వాత ఈ పంట నమోదు యొక్క ఆవశ్యకతను వివరించి ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచు వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు గురించి వివరించి రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ ఆత్మ బీటీయం మాట్లాడుతూ ఆత్మా ద్వారా రైతులకు శాస్త్ర విజ్ఞానాన్ని ప్రదర్శన క్షేత్రాలు , శిక్షణ కార్యక్రమాలు మరియు విజ్ఞాన యాత్రలు ద్వారా అందించటం జరుగుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వారు పొగాకు పంట కు బదులుగా జొన్న, మొక్కజొన్న ,అపరాలు, చిరుధాన్యాలు సాగు చేసుకోవాల్సిందిగా సూచించారు, తర్వాత ఈ పంట నమోదు యొక్క ఆవశ్యకతను వివరించి ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచు వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు గురించి వివరించి రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.కృష్ణ ఆత్మ బీటీయం మాట్లాడుతూ ఆత్మా ద్వారా రైతులకు శాస్త్ర విజ్ఞానాన్ని ప్రదర్శన క్షేత్రాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు విజ్ఞాన యాత్రలు ద్వారా అందించటం జరుగుతుందని రైతులకు వివరించారు. కార్యక్రమంలో కె శ్రీహరి ఏఈఓ, ఉదయ్ కిరణ్ గ్రామ ఉద్యానశాఖ అధికారి, రైతులు పాల్గొన్నారు.

## రైతులకూ అందుబాటులో యూరియా



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలో యూరియా, ఎరువులు కొరత లేదని, పంటలకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయశాఖ ఎఓ చంద్రశేఖర్, తహశీల్దార్ జె.ప్రభాకరరావు రైతులకు సూచించారు. శనివారం మండల రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో నిర్వహించిన ప్రెస్ మీట్ నందు ఎఓ చంద్రశేఖర్, తహశీల్దార్ ప్రభాకరరావు పాల్గొని మండలంలో రైతులు సాగుచేస్తూన్న పంటల విస్తీర్ణం, యూరియా నిల్వల వివరాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న దృష్ట్యా రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రాథమిక పరపతి సంఘాలు,ప్రవేటు డీలర్లు రైతు సేవా కేంద్రాలలో సరిపడా నిల్వలు ఉన్నాయన్నారు. తహశీల్దార్ జె.ప్రభాకరరావు మాట్లాడుతూ రైతులు అపోహలతో ముందస్తుగా నిల్వ చేయవద్దన్నారు. వ్యక్తులు, డీలర్లు ఏవరైనా అధిక మొత్తంలో నిల్వ చేస్తే టాస్క్ ఫోర్స్ టీం చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. అనంతరం టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో కడవకుదురు మాధవ ఫెర్టిలైజర్ షాపును సందర్శించి ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై విజయభాస్కర్, తహశీల్దార్ జె.ప్రభాకరరావు, ఏఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మండలంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రపై నిర్లక్ష్యం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అధికారుల నిర్లక్ష్యం వహించడం ఎటు వంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం ప్రభుత్వ కార్యక్రమాలకు అధికారులు ఇస్తున్న ప్రాధాన్యత అర్ధమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్రపై ప్రజలకు అవగాహన కల్పించడం పరిశుభ్రత అంటువ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు చెత్తసేకరణ చెత్తసంపద కేంద్రాలు ఉపయోగాలు గురించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛఅంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అనేక కార్యక్రమాలు చేపడుతుంటే స్థానిక అధికారులు మాత్రం మాకు ఇవేమీపట్టవంటూ ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించకపోవడం గమనార్హం.

## ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్మన్ గమాట్లాడుతూ ప్రకాశం పంతులు న్యాయవృత్తి నుండీ వచ్చి స్వాతంత్ర కోసం పోరాడి, ఉన్నదంతా ప్రజల కోసం ఖర్చుపెట్టి, ఉన్నంతంగా బ్రతికారని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయినప్పటికినూ, నిరడంబర జీవితం గడిపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు .మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ 1928లో మద్రాస్‌లో సైమన్ కమిషన్ వ్యతిరేక నిరసనలో, పోలీసులు కాల్పులు జరపబోతున్న సమయంలో ప్రకాశం పంతులు ముందుకు వచ్చి తన వక్షస్థలాన్ని చూపించి దమ్ముంటే కాల్చండి అని నిలిచిన ధైర్యశాలి అన్నారు. ఆ ధైర్యసాహసమే ఆయనకు ఆంధ్రకేసరి అనే బిరుదు తెచ్చిపెట్టిందన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ నిరాడంబర జీవనం గడిపి, నిజాయితీతో, పారదర్శకతతో పరిపాలించారని తెలిపారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం సేవ చేయాలని కోరుతున్నానని పేర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయమని కనిగిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ ధూళిపాళ్ల మల్లికార్జునరావు అన్నారు. శనివారం వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో జరిగిన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రకాశం పంతులు న్యాయ వాదిగా పనిచేస్తూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని గడగడలాడించిన చరిత్ర ప్రకాశం పంతులుదని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన నీతి నిజాయితీలతో పనిచేశారని కొనియాడారు. ప్రకాశం పంతులు జీవితం యువతకు ఆదర్శమని మల్లికార్జున్ రావు అన్నారు.ప్రకాశం పంతులు నేటి తరానికి ఆదర్శమని కనిగిరి బ్రాహ్మణ సంఘం నాయకులు చక్కిలం మురళీకృష్ణ, సాదు చలపతిరావు, సింగంపల్లి రాంప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల వేదిక కనిగిరి నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు, వేగినేటి వెంకట సుబ్బారెడ్డి ,వేముల మైనర్ బాబు,మహిళా విభాగ అధ్యక్షులు లక్ష్మీ శ్రీరామ, వెంకటేశ్వర్లు షేక్ బాషా, వెంకటేశ్వర్ రెడ్డి, ప్రజా హక్కుల వేదిక నాయకుడు బత్తుల సునీల్, బ్రాహ్మణ సంఘం నాయకులు ఐనంపూడి చంద్రశేఖర్, ప్రసాద్ పిడుగు రామచంద్రరావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి బార్‌కు దరఖాస్తులు ఆహ్వానం

### 26వ తేదీతో బార్ దరఖాస్తులకు ఆఖరు

### చీమకుర్తి ఎక్సైజ్ సిఐ సుకన్య

చీమకుర్తి, మేజరన్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన బార్‌పాలసీ 2025-28 గురించి ప్రకాశం జిల్లా గెజిట్ నోటిఫికేషన్ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్, ఒంగోలు గారు ఇవ్వడం జరిగింది, అందులో చీమకుర్తి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చీమకుర్తి మున్సిపాలిటీ నందు ఒక బార్ నోటిఫైడ్ చేయడమైనది. ఆసక్తి కలిగిన వారు Http.//oc.hpfsprojects.com పోర్టల్ నందు 18-08-2025 నుండి 26-08-2025 వరకు onlineలో, offlineలో, హైబ్రిడ్ పద్ధతి లో అప్లై చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగింది, నాలుగు అప్లికేషన్ వస్తేనే లాటరీ తీస్తారు, నాలుగు అప్లికేషన్ రాకపోతే లాటరీ తీయరు, లాటరీ తీయకపోతే దరఖాస్తుదారులకు ఫీజు వెనక్కి ఇస్తామని ప్రభుత్వ వారు ప్రకటించారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా చీమకుర్తి చీమకుర్తి ఎక్సైజ్ సి.ఐ., ఎం.యం. సుకన్య ఒక ప్రకటనలో తెలిపారు.

## అర్హత లేకపోయినా సదరం సర్టిఫికెట్ మంజూరు చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

### నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు మదర్‌వలి

పొదిలి, మేజర్ న్యూస్ : అర్హత లేకపోయినా సదరం సర్టిఫికెట్ మంజూరు చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి జిల్లా అధ్యక్షులు ముల్లా మదర్‌వలి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అత్యవసర దివ్యాంగుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వాలు మారిన దివ్యాంగుల బ్రతుకుల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. కనపడక, వినపడక, మాట్లాడలేని, నడవలేని దివ్యాంగులకు ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ ప్రమాణికంగా తీసుకొని సామాజిక పెన్షన్ అందిస్తుందన్నారు. అయితే గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఎటువంటి తేడా లేదని విమర్శించారు. గత ప్రభుత్వం అకారణంగా పలు సాకులు చూపి సుమారు లక్ష మంది దివ్యాంగుల పెన్షన్లు తీసివేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మేమేమి తక్కువ కాదు అంటూ దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ జరిపి 1,8,000మంది దివ్యాంగుల పెన్షన్లకు కోత విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా మెడికల్ పోర్ట్ అథారిటీ వారు ఇచ్చిన సదరం సర్టిఫికెట్ను వెరిఫికేషన్ రాష్ట్ర మెడికల్ బోర్డు అథారిటీ విశాఖపట్నం వారు చేయాలని, అయితే ఇదేమీ పట్టని కూటమి ప్రభుత్వం మాత్రం మండలాలలో పట్టణాలలో నగరాలలో ఉన్న వైద్యశాలలలో వైద్య పరీక్షలు నిర్వహించి అవగాహన లేని కొంతమంది డాక్టర్ల నిర్వాహకం వల్ల అర్హులు కూడా అనర్హుల బాట పట్టారన్నారు. దీనిని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇప్పటికైనా అనర్హులకు సదరం సర్టిఫికెట్లు జారీ చేసిన ప్రభుత్వ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి సభ్యులు మందుల కృష్ణ, సయ్యద్ ఆరిఫా, సుభాని, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## కలుపు నివారణకు యాజమాన్య పద్ధతులు చేపట్టాలి: డాక్టర్ సంధ్యారాణి




దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఖరీఫ్ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులు చేపట్టాలని వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి వ్యవసాయ అధికారులకు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఆగస్టు మాసానికి ఏర్పాటుచేసిన శిక్షణ, సందర్శన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాఖ అధికారులకు ప్రస్తుత పంటల్లో తగు సూచనలు సలహాలు అందించారు. వివిధ మండలాల వ్యవసాయ అధికారులు వ్యవసాయ పరిశోధనా స్థానం రీసెర్చ్ అసోసియేట్స్ హరిత, డాక్టర్ సుమన్ కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి ఆరోపణపై విచారణ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కడవకుదురు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో గతంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేసిన కొమ్ము సుబ్బారావుపై వచ్చిన ఆరోపణపై శనివారం చిరాల డిఎల్డిఓ ఎన్.పద్మావతి విచారణ జరిపారు. సుబ్బారావు విధులు నిర్వహిస్తున్న నాలుగు సంవత్సరాల సమాయంలో సుమారు 2.50 అవినీతి జరిగినట్లు, ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తు తనకు,కస్తూరిభా కళాశాలలో ఉపాధ్యాయు రాలుగా విధులు నిర్వహిస్తున్న తన భార్యకు వంద రోజుల పని దినాలు చేసినట్లు రికార్డు చేసి నిధులు దారి మర ల్చారని, జి.రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తి చనిపోయిన రొండు



సంవత్సరాలు పాటు ఉపాధి కూలి చెల్లింపులు చేసారని,రామకృష్ణాపురం పంచాయతీలలో డేటా ఆపరేటర్‌గా పనిచేసిన మురికిపూడి విజయ బాబుకి అక్రమంగా నిధులు మరల్చినట్లు బేతపూడి సురేష్, దేవతోటి నాగరాజు, కనపర్తి వీరాస్వామి బాపట్ల కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స సెల్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శనివారం చిరాల డిఎల్డిఓ పద్మావతి మహత్మ గాంధీ ఉపాధి హామీ పథకం సిబ్బంది,స్థానిక కస్తూరిబా కళాశాల ప్రిన్సిపాల్ సుమంజిలి సమక్షంలో విచారణ జరిపారు. విచారణ అనంతరం విచారణధికారి పద్మావతి మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీపై విచారణ జరిపినట్లు, నివేదికను జిల్లా కలెక్టర్‌కి పంపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ పూర్ణచంద్రరావు, ఎపిఎమ్ లక్ష్మీదేవి, ఉపాధి సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి: డిఎస్పీ



కనిగిరి, మేజర్‌న్యూస్: రౌడీ షీటర్లు, లైంగిక నేరస్తులు సమాజంలో సత్ప్రవర్తన కలిగి ఉండాలని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో లైంగిక నేరస్థులు ,రౌడీ షీటర్లకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేర కార్యకలాపాలు, సమూహ ఘర్షణలు లేదా సామాజిక వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్టబద్ధమైన మార్గాల ద్వారా జీవనోపాధి సంపాదించడానికి పాటుపడాలన్నారు. మద్యం, మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి పాల్పడకుండా క్రమశిక్షణతో మెలగాలన్నారు. ప్రజా కార్యక్రమాలు మరియు పండుగల సమయంలో శాంతిని కాపాడడంలో పోలీసులకు సహకరించాలన్నారు. లైంగిక నేరస్థులందరూ ఏదైనా నేరపూరిత లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.శ్రీరామ్ ఉన్నారు.

## 28న నూతన పోలింగ్ బూత్‌ల కోసం కసరత్తు



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల తహసీల్దార్ కార్యాలయంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన రాజకీయ పార్టీలతో చీరాల అసెంబ్లీ సంబంధించి బూత్‌లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చీరాల నియోజకవర్గంలో 218 పోలింగ్ బూతులతో 28 పోలింగ్ బూత్‌లో అదనంగా పెట్టవలసిన అవసరం ఉందని ఓటర్ల పరిమితిని బట్టి ఇంకా పెంచే అవకాశం ఉందని తెలియజేశారు. చీరాల నియోజకవర్గంలో ఇప్పటివరకు ఫామ్ సిక్స్ 60 అప్లికేషన్ రాగా 15 అప్లికేషన్ పెండింగ్లో ఉన్నాయని ఫార్మ్ సెవెన్ 182 రాగా 53 అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నాయని ఫార్మ్ ఎయిట్ 345 లాగా 97 పెండింగ్‌లో ఉన్నాయని వీటన్నిటిని తదుపరి సమావేశంలోపల సరి చేస్తామని చెప్పారు. అదేవిధంగా కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటర్‌గా నమోదు చేయడానికి అన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నించాలని చెప్పారు. ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపి కృష్ణ, చీరాల మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కీర్తి ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు గూడూరు శివరాం ప్రసాద్ సిపిఎం పార్టీ నాయకులు ఎన్.బాబురావు, వైసీపీ నాయకులు అంకాల రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు భరణి రావు పాల్గొన్నారు.

## చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర యశ్వంత్ సీఐ షేక్ ఖాజావలి, ఎస్సై టీ.శ్రీరామ్, కనిగిరి మున్సిపల్ కమిషనర్ పి కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ విగ్రహాల కమిటీ సభ్యులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగను శాంతియుతంగా, సాఫీగా నిర్వహించుకోవాలన్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులతో సహకరించి పండుగను సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని కమిటీ సభ్యులను కోరారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం జరిపే సమయంలో ఎటువంటి వాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్న విగ్రహం నుండి పెద్ద విగ్రహం వరకు ప్రతి ఒక్క విగ్రహానికి తప్పనిసరిగా పోలీసు వారి పరిమిషన్ తీసుకోవాలని తెలిపారు.

## ఘనంగా టంగుటూరి ప్రకాశం జయంతి వేడుకలు



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు ఆధ్వర్యంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి తహశీల్దార్ ప్రభాకరరావు, కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘణంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారి తుపాకులకు ఎదురు నిల్చొని కాల్చండి దమ్ముంటే అని గుండెను చూపించిన తెలుగు సింహం, లాయర్‌గా తన సంపాధన కూడా స్వతంత్రం కోసం ఖర్చుబెట్టి చివరికి వారసులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వ లేని నిజాయితీ పరుడు, ఆంధ్ర రాష్టంకి తొలి ముఖ్యమంత్రి, నిష్కలంక మనసు తో తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాన్ని సాగించిన మహనీయుడు ప్రకాశం పంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె.ప్రభాకరరావు, డిప్యూటీ తహశీల్దార్ సుజాత, మండల సర్వేయర్ సజ్జ లోకేష్, అర్ఐ బి.దానియేలు, విఅర్ఓలు ఆమంచి సత్యం, నాగేశ్వరరావు, పి.నాగరాజు రెడ్డి, చెంచుపున్నామ్మ, పద్మ, విజయ్, షాలేమ్, నాయకులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి:ఎస్ఐ




పంగులూరు, మేజర్ న్యూస్: యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎస్సై బి. వినోద్ బాబు అన్నారు. మండలంలోని ముప్పవరం పాటిబండ్ల శ్రీమన్నారాయణ చౌదరి కమిటీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల ప్రసాద్ ఆధ్వర్యంలో రేనింగవరం ఎస్సై బత్తిని వినోద్ బాబు అధ్యక్షతన ఈగల్ టీమ్ వారి ఆధ్వర్యంలో నో డ్రగ్స్, నో టెన్షన్ మాదక ద్రవ్యాల నివారణే ప్రధాన లక్ష్యం పై విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్య ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యమని, వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి చదవడం ద్వారా సమాజంలో ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనాలతో ఉజ్వల భవిష్యత్తు నాశనం చేసుకోకూడదు అన్నారు. చాలామంది యువత మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారి నడవడికను గమనించాలని అన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడైనా విక్రయిస్తుంన్నా, సేవిస్తున్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమాచార అందించాలన్నారు. నో డ్రగ్స్ – నో టెన్షన్ ఇదే మీ సక్సెస్ కు తారక మంత్రమని విద్యార్థులచే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, హనుమంతరావు, పి.డి. రాయని శేషగిరి, గ్రామ సచివాలయ మహిళా పోలీసులు కాటా అనంతలక్ష్మి, అమ్మని, సుమలత, మంజుష, రాధమ్మ, విజయలక్ష్మి, ఉజ్వల తిరిష్మా, అంగనవాడి సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, కానిస్టేబుల్స్ దిలీప్, వెంకటేశ్వర్లు, మోషే, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గొడుగులు, టీ ప్లాస్కులు అందజేసిన ఏఎంసీ చైర్మన్

### ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఇచ్చిన కానుకలు రైతుల చేతికి

పీసీపల్లి,(పామూరు) మేజర్‌న్యూస్: కనిగిరిలో నిర్వహించిన రైతు సంబ రాలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమకూర్చిన గొడుగులు, టీ ప్లాస్కులను కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పీసీపల్లి గ్రామ సచివాలయంలో శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ జైన్ లుద్దీన్,మండల పరిధిలోని రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : తహసిల్దార్

పంగులూరు, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్ వాడకాన్ని నియంత్రించాలని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మండల తహసిల్దార్ పి సింగారావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె స్వరూప రాణి అధ్యక్షతన మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ వ్యాధిని నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత గ్రామస్తులు, అధికారులు, ఆరోగ్య సిబ్బంది, మహిళా పోలీసులు మానవహారంగా ఏర్పడి ప్రమాదాలకు మూలమైన డెంగ్యూ వ్యాధిని నివారించుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. డాక్టర్ బాల రాజేశ్వరి మాట్లాడుతూ ఇంటిలో ఉన్న నీటి నిల్వల మీద దోమలు గుడ్లు పెట్టకుండా మూతవేయాలని ఇంటి లోపల బయట నీటిని వాళ్ళు లేకుండా జాగ్రత్త వహించాలని ఇంటి పరిసరాలలో త్రాగి వదిలేసిన కొబ్బరి బోండాలు పాత టైర్లు ఖాళీ డబ్బాలు రాతి రుబ్బు రోలు పనికిరాని ఎయిర్ కూలర్స్ ఉంచకుండా చూడవలెనని అన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీగా డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్ బాబు, మండల పరిషత్తు అధికారిని కె.స్వరూపారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ అనంతరాజు, డిప్యూటీ ఎం.పీ.డీ.వో కె.సుమంత్, ఏ.ఈ ఆర్డబ్ల్యూఎస్ శివయ్య ఏ.పీ.ఎం. కోటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి బి. రాంబాబు మండల్ లెవెల్ ఆఫీసర్స్ , సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నల్లబర్లి తెల్లబల్లి పొగాకు సాగు నిషేధం

### వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి



పంగులూరు, మేజర్‌న్యూస్: నల్లబర్లి తెల్ల బర్లి పొగాకు సాగు చేయడం ప్రభుత్వం నిషేధించిందని, పొగాకు సాగు చేస్తే దున్ను వేయడం జరుగు తుందని మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులకు సమావేశంలో శనివారం అధికారి డి సుబ్బారెడ్డి శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ వెంకటమురళి ఆదేశాలతో మండల స్థాయిలో మండల తాసిల్దార్ పి సింగారావు చైర్మన్, గ్రామ వ్యవసాయ సహాయకులు డి సుబ్బారెడ్డి కన్వీనర్ , పంచాయతీ సెక్రటరీ, మహిళా పోలీస్ సభ్యులు గాను ఒక కమిటీ తయారు చేయటం జరిగినదిని వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి తెలిపారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతిలో భాగంగా రసాయనకి ఎరువులు మాత్రమే కాకుండా అందుబాటులో ఉన్నటువంటి జీవన సేంద్రియ ఎరువులను వాడుకొని పంటలు పండించుకోవచ్చునని రైతులకు సూచనలు ఇవ్వవలసిందిగా వ్యవసాయ సహాయకుడులకు ఆదేశించారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: సిఐ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకుని పోలీసువారికి సహకరించాలని పామూరు సిఐ భీమానాయక్ అన్నారు. శనివారం స్థానిక పోలీసుస్టేషనులో గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు శాంతికమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ మండపాలకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని ప్రభుత్వ నిబంధనల మేరకు వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని ఎటువంటి ఘర్షణ వాతావరణం ప్రజలకు ఇబ్బందులు లేకుండా అనుమతి తీసుకున్న ప్రకారం విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ భీమానాయక్, యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్, సిబ్బంది, శాంతికమిటీ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిన సమరయోధుడు ప్రకాశం పంతులు: గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్ న్యూస్. పిల్లోడు తుపాకి రొమ్ము విరిచి ఎదుర్కొన్న సమరయోధుడిగా ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిన తొలి ముఖ్యమంత్రిగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి బాటలు వేసిన దర్శ నీకుడి టంగుటూరి ప్రకాశం పంతులని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153వజయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి పూలమావేసి గొట్టిపాటి లక్ష్మీ నివాళులు అర్పించారు. దర్శిలోని ట్రెజరీ ఆఫీస్ మీటింగ్ హాల్ నందు శనివారం టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమావేసి నివాళులు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అర్పించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రవణ్ కుమార్ , ఎస్. ఐ మురళి టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య గారు, మున్సిపల్ కమిషనర్ వై మహేష్ సంఘసేవకులు జి. వి. రత్నం తదితలు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ.... భారత రాజకీయవేత్త స్వాతంత్ర సమర యోధుడు,ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, 'టంగుటూరి ప్రకాశం' పంతులు సుప్రసిద్ద స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు, టంగుటూరి ప్రకాశం పంతులు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకడని అన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించాడు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. ఈ కార్యక్రమం లో కూటమి శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు. ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ సిఐ. ముండ్లమూరు మేజర్ న్యూస్. మండలంలోని ఎరువులు ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మండలంలోని భీమవరంలో గల ఎరువులు షాపులో విజిలెన్స్ సీఐ రాఘవరావు శనివారం తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీల్లో రిజిస్టర్ లోని స్టాకుకు గోడౌన్ లోని స్టాకు తేడా ఉన్నట్లు విలియన్స్ అధికారులు గుర్తించారు. నిర్వాహకుడుపై కేసు నమోదు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిరుమల రావు సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ ఢీకొని మహిళ మృతి



సంతమాగులూరు మేజర్ న్యూస్ : మండలంలోని రామిరెడ్డి పాలెం వద్ద ప్రధాన రహదారిపై రామాలయం వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి సంతమాగు లూరు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపిన వివరాల మేరకు వినుకొండ మండలం గోక్నన కొండ గ్రామానికి చెందిన గద్దల తిరుపతయ్య ఆయన భార్య కోటేశ్వరమ్మ ద్విచక్రవాహనంపై వస్తుండగా. రామిరెడ్డి పాలెం వద్ద వెనుక నుండి వస్తున్న లారీ అతి వేగంతో నిర్లక్ష్యంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొని కొంత దూరం ఈడ్చుకు వెళ్ళింది ఈ ప్రమాదంలో కోటేశ్వరమ్మ తల భాగం నుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందింది భర్త తిరుపతయ్యకు తీవ్ర గాయాలు కాగా 108సిబ్బంది బాధితున్ని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.

## ఒంగోలు సిపిఐ రాష్ట్ర మహాసభకు తరలిన నాయకులు

కొనకనమిట్ల,మేజర్ న్యూస్: ఒంగోలులో జరుగుతున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల కు కొ నకనమిట్ల మండలం నుంచి5 వాహనాల్లో శనివారం తరలి వెళ్లారు. స్థానిక గుజ్జుల ఎలమందరెడ్డి స్మారక భవనం(సిపిఐ) నుంచి వాహనాలను జండా ఊపి మండల కార్యదర్శి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పీవీ కొండయ్య, ఏపీ రైతు సంఘం అధ్యక్షులుఎస్ వెంకటేశ్వర్లు వాహనాలను తరలించారు. అంగనవాడి వర్కర్స్, హెల్పర్లు సంఘం నాయకులు పుల్లమ్మ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు పి చిన్న, పలువురు నాయకులు తరలి వెళ్లారు.

## ఆంధ్రకేసరిలో ఘనంగా ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతావని గర్వించదగిన మహనీయులలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపును పొందారని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి కొనియాడారు. స్థానిక ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయ ప్రాంగణం లోగల సమావేశపు హాలులో జరిగిన ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 154వ జయంతి వేడుకల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి తన ప్రారంభోపన్యాసంలో ప్రకాశం పంతులు ధైర్య సాహసాలు, త్యాగనిరతి, పట్టుదల, ఉన్నతమైన గుణ, గణాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ స్టూడెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ఏ. భారతీ దేవి ఏ.కే.యూ ఉన్నతాధికారులను వేదిక పైకి ఆహ్వానించగా, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్డి ప్రొఫెసర్ గుత్తి.రాజ మోహన్ రావు, సి.ఈ. ప్రొఫెసర్ జి.సోమ శేఖర, సిడిసి డీన్ డాక్టర్ కే.వి.ఎన్.రాజు తోబాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జైల్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

### – స్థలాన్ని పరిశీలించిన డిఐజి వరప్రసాద్, డాక్టర్ లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: జైల్ భవన నిర్మాణానికి అధికారులు శనివారం స్థలని పరిశీలించారు. విజయవాడ జైలు శాఖ డిఐజి చిరుమామిళ్ల వరప్రసాద్ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఎన్.ఎస్.పి కాలనీలో స్థలాన్ని స్థలాన్ని పరిశీలించారు. జై భవన నిర్మాణానికి రెండు ఎకరాల వరకు భూమికావాలని అందులో భాగంగా ఎన్నెస్పీ కాలనీలో స్థలాన్ని పరిశీలించారు. కాలనీలో రెండు ప్రదేశాలలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు జైలు శాఖ డిఎస్పి వరుణ్ రెడ్డి తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎన్ఎస్‌పి ఈ రామకృష్ణ దర్శి జైలర్ పీవీ కోటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషిచేస్తున్నట్లు షేక్ బుజ్జి(సర్పంచ్)తెలిపారు. శనివారం స్థానిక సచివాలయం ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగింపు అదేవిధంగా కోవిలంపాడు మిట్టపాలెం గ్రామాల్లో వీధిలైట్ల మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ పంచాయతీ ప్రజలకు అవసరమైన మౌళికవసతులు కల్పించడానికి ప్రత్యేకంగా కృషిచేస్తున్నట్లు అందులో భాగంగా తాగునీరు వసతులు, వీధిదీపాల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వాహణ చేపడుతున్నట్లు పంచాయతీ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని షేక్ బుజ్జి అన్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి:ఎంపీపీ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: అందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర విజయవంతం అవుతుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గత డిశంబర్ మాసం నుండి ప్రతి నెలా మూడవ శనివారం ఒక్కొక్క నెల ఒక్కొక్క లక్ష్యంతో కార్యక్రమం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమశాఖ ఈడీ, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు తెలిపారు. హ్యాండ్స్ క్లీనింగ్, డ్రై క్లీనింగ్ ప్రధానాంశంగా ఈ వారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి మాట్లాడుతూ మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని అన్నారు. ఎంపీడీఓ సానికొమ్ము నత్యం, ఎపీఓ వెంకట రావు, ఎపీఎం దేవ రాజ్, గ్రామ కార్యదర్శి షేక్ షహనాజ్ బేగం, టిడిపి క్లస్టర్ ఇన్చార్జి రాచకొండ వెంకట రావు, నవులూరి విద్యా సాగర్, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. తూర్పుగంగవరంలో పంచాయితీ కార్యాలయం ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, ఎంపీడీఓ సత్యం, టిడిపి నాయకులు చందన, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏల్చూరు పిఎసిఎస్ చైర్మన్‌గా శీను బాబు

సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని ఏల్చూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా ఏల్చూరి గ్రామానికి చెందిన నారదాసు శ్రీను బాబును నియమించినట్లు తెలిసింది ప్రభుత్వం నియమించిన త్రీ మెన్ కమిటీలో సభ్యులుగా గాద ఏడుకొండలు దేవరపల్లి నరసింహారెడ్డి లను నియమించారు

## సిపిఐ రాష్ట్ర మహాసభలకు తరలిన శ్రేణులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: శనివారం ఒంగోలులో జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్రమహాసభలకు సిపిఐ మండలకార్యదర్శి ఎస్ కెవై పెదమస్తాన్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఉదయం వందలాది మంది సిపిఐ కార్యకర్తలు అభిమానులు వాహనాలలో మండల కేంద్రమైన సీఎస్‌పురం పట్టణం నుండి ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా పెదమస్తాన్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ కార్మికుల కర్షకుల అన్నివర్గాలకు న్యాయం జరిగేలా సీపీఐ పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు అందుకు నిదర్శనం మండలం నుండి రాష్ట్ర మహాసభలకు తరలివచ్చిన సిపిఐ కార్యకర్తలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన




దర్శి, మేజర్‌న్యూస్: జిల్లా వనరుల కేంద్రం శాస్త్రవేత్త బృందంతో కలిసి దర్శి మండలం లోని చింతలపాలెం, తూర్పు వీరయపాలెం, బొట్లపాలెం గ్రామాల్లో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ జి. రమేష్ మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు, వరిలో నారు మడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త ఎమ్.రజనీ కుమారి, ఎ.డి.ఎ రామ్మోహన్, దర్శి ఎ.డి.ఎ.కె బాలాజీ నాయక్, వ్యవసాయాధికారి రాధ, శేషమ్మ, శైలజ, వి.ఎ.ఎ.లు పాల్గొన్నారు.